ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వనపర్తి
బుధవారం 23, ఆగస్టు 2017, పేజీలు 20



ఈ ఏడాది వరి సాగు సందిగ్ధంలో పడింది. ఓ వైపు వరుణుడు కరుణించకపోవడం.. మరో వైపు కాలువల వెంట సాగు నీరు ఆలస్యంగా విడుదల కావడంతో ఆ ప్రభావం వరిసాగుపై పడింది. వర్షాలు కురుస్తాయని దుక్కి దున్నిన రైతులు పొలాలను అలాగే వదిలేశారు. జిల్లాలో 60 వేల ఎకరాలకు పైగా వరి పంట సాగవుతోందని వ్యవసాయాధికారులు వేసిన అంచనాలు తలకిందులయ్యాయి. అనుకున్న స్థాయిలో వర్షాలు కురవకపోవడం...చెరువులు, కుంటలు నీళ్లు లేక వెలవెలబోవడం...బోరుబావుల్లో సైతం అరకొర నీరు వస్తుండడంతో అన్నదాతలు వరిసాగు చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. అయితే కొందరు రైతులు వరి సాగును వదిలి ఆరుతడి పంటలపై దృష్టి సారించారు.

- వనపర్తి వ్యవసాయం

వర్షాభావం వల్లే...



జిల్లాలో 60 వేల ఎకరాలకు పైగా వరి సాగవుతోందని భావించాం. కానీ ఇప్పటి వరకు 28 వేల ఎకరాల్లో మాత్రమే వరి సాగైంది. ఈ నెల చివరి కల్లా మరో 5 వేల నుంచి 10 వేల ఎకరాల వరకు సాగు కావచ్చు. వర్షాభావం వల్ల ఈ పరిస్థితి నెలకొన్నది. జిల్లాలో మోస్తారు వర్షాలు కురియడం వల్ల గతంలో కంటే ఈ ఏడాది ఖరీఫ్‌లో ఆరుతడి పంటలు పెరిగాయి. కంది, మినుముల సాగు పెరిగింది.

- నూతన్‌కుమార్,
వ్యవసాయశాఖ టెక్నికల్ ఏడీఏ, వనపర్తి



వరిసాగు సందిగ్ధం

3

- వర్షాభావం, నీటి విడుదల ఆలస్యమే కారణం
- 60 వేలకు పైగా సాగవుతుందని అంచనా
- నేటికి 28 వేల ఎకరాల్లోనే మాత్రమే సాగు
- తలకిందులైన వ్యవసాయాధికారుల అంచనా
- ఆరుతడి పంటలపై దృష్టి సారిస్తున్న రైతులు



బోనం ఎత్తుకొస్తున్న మహిళ



చదరంగంలో చిచ్చర పిడుగు

- ఐదేళ్ల వయస్సులోనే తొలి ఎత్తులు
- తండ్రే ఆది గురువు
- జాతీయ స్థాయికి ఎదిగిన హర్షవర్దన్
- ప్రోత్సాహం లేక ఢిల్లీ టోర్నమెంట్‌కు దూరం
- స్పాన్సర్లు ముందుకు వస్తే సత్తా చాటుతానంటున్న యువకుడు

10

చదరంగంలో తండ్రి వద్దే ఓనమాలు నేర్చుకున్నాడు. భటులను ముందుకు నడిపించడం.. అశ్వాలు, ఒంటెలు, ఏనుగులతో ప్రత్యర్థిని ఉక్కిరి బిక్కిరి చేసి చెక్ పెట్టడం అతనికి వెన్నతో పెట్టిన విద్య. అతనే పాన్‌గల్ మండలం మాందాపురం గ్రామానికి చెందిన హర్షవర్ధన్. ఎన్నో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకున్నాడు. స్పాన్సర్స్ అండగా నితబడితే గ్రాండ్ మాస్టర్‌గా ఎదుగుతానంటున్న హర్షవర్ధన్ లక్ష్యం నెరవేరాలని ఆశిద్దాం.

- వనపర్తి

నిధులు.. విధులు నిల్



- నిర్వీర్యమైన జిల్లా పరిషత్
- మూడేళ్లుగా ఇదే పరిస్థితి
- నిలిచిన బీఆర్‌జీఎఫ్, 14వ ఫైనాన్స్ నిధులు
- అరకొరగా వస్తున్న స్టేట్, జనరల్ ఫండ్సే దిక్కు
- అడ్మినిస్ట్రేషన్ కే పరిమితమైన యంత్రాంగం
- గ్రామాల్లో తిరగలేకపోతున్న జడ్పీటీసీ సభ్యులు

వివరాలు మధ్య పేజీల్లో



పోచమ్మ గుడి వద్ద కిక్కిరిసిన జనాలు

బోనమో తల్లి

- బోనాలతో భారీగా తరలి వచ్చిన మహిళలు
- డప్పులు...నృత్యాలతో ఊరేగింపులు
- భక్తులతో కిటకిట లాడిన పోచమ్మ గుడి
- అమ్మవారిని దర్శించుకున్న రాజకీయ నేతలు

జిల్లాలో బోనాల ఉత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. బోనం కుండలకు రంగులు అద్ది పూలతో అందంగా అలంకరించి పసుపు, కుంకుమ, వేపాకులతో ముస్తాబు చేశారు. మహిళలు పట్టుచీరలు ధరించి బోనాలు ఎత్తుకొని పోచమ్మ ఆలయానికి తరలివచ్చారు. డప్పుల మోతతో జిల్లా కేంద్రం మారుమోగగా.. యువకుల నృత్యాలు అలరించాయి.

- వనపర్తి సాంస్కృతికం

వివరాలు మధ్య పేజీల్లో

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఎంపీటీసీలకు నిధులు కేటాయించాలి

● బాబురెడ్డి, ఐదవ ఎంపీటీసీ సభ్యుడు, కొత్తకోట



కొత్తకోట: పంచాయతీ రాజ్ శాఖ ఐదు అంచల వ్యవస్థలో ప్రజాప్రతినిధులుగా ఎన్ను కున్న ఎంపీటీసీలకు కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధులు, నిధులు కేటాయించాలి. ప్రజల చేత ఎన్నుకొనబడి, ఎలాంటి అభివృద్ధి పనులు చేయ లేకపోతున్నమని ఐదవ ఎంపీటీసీ సభ్యుడు బాబురెడ్డి ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంట ర్వ్యూలో పేర్కొన్నారు.

ఎంపీటీసీ పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నాయి..?

బాబురెడ్డి: ఐదు వార్డులు ఉన్నాయి. కానీ అన్ని పట్టణ శివారు వార్డులు కావడంతో గత కొంత కాలం నుండి అభివృద్ధికి నోచుకోలేదు

మీరు చేపట్టిన అభివృద్ధి పనులు ...?

బాబురెడ్డి: రూ.15 లక్షలతో డ్రైనేజీలు, సీసీ రోడ్డు నిర్మాణం, మూడు మంచి నీటి బోర్లు వేసి మోటార్లు అమర్చాం. మరుగుదొడ్లు మంజూరు చేయించాం.

నిధులు ఎలా రాబట్టారు..?

బాబురెడ్డి: ఎంపీటీసీలకంటూ ప్రత్యేకంగా నిధులు లేవు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ గుంత మౌనిక, సర్పంచు చెన్నకేశవరెడ్డి సహకారంతో ప్రజల పరిస్థితి వివరించి నిధులు మంజూరు చేయించి పనులు చేశాం.

దీర్ఘ కాలిక సమస్యలు గుర్తించారా..?

బాబురెడ్డి: దండుగడ్డ కాలనీలో ప్రతి వేసవిలో నీటి ఎద్దడి ఉండేది. ఎమ్మెల్యే నిధుల నుండి బోర్లు వేసి నీటి సమస్యను పరిష్కరించాం.

కుమ్మరికుంట కాలనీ పరిస్థితి ఏంటీ...?

బాబురెడ్డి: ఆ కాలనీ కొత్తగా నిర్మాణం అవుతుంది. ఇప్పటికే విద్యుత్ పోల్స్ వేశాం. త్వరలోనే వీధి లైట్లు ఏర్పాటుచేస్తాం.

ఉద్యోగ పర్వం

సేవలకు విశ్రాంతి లేదు

- సంఘంతో సమస్యల పరిష్కారం
- స్వచ్ఛంద కార్యక్రమాలకు తోడ్పాటు
- కంటి వైద్య శిబిరాలకు తమ వంతు చేయూత
- శక్తి ఉన్నంత వరకూ సేవ చేస్తాం



కార్యాలయానికి వచ్చిన విశ్రాంత ఉద్యోగులు

కొత్తకోట: ప్రభుత్వానికి అధికారికంగా సేవలు చేయడంలో(ఉద్యోగానికి) రిటైర్డ్‌మెంట్ ఉన్న సామాజిక సేవలకు రిటైర్డ్ లేదంటున్నారు కొత్త కోట మండలంలోని విశ్రాంత ఉద్యోగులు. మను మండ్లు, మనమరాండ్లతో కాలక్షేపం చేయాల్సిన 60 - 70 ఏళ్ళ వయస్సు పైబడిన వారు సంఘం ఏర్పాటు చేసుకొని సంఘ కార్యక్రమాలు నడుపుకో నుటకు అద్దె భవనంలో కార్యాలయాన్ని కొనసాగి స్తున్నారు. కార్యవర్గం చేసిన నిర్ణయాలను తీర్మానా లను తూచ తప్పకుండ పాటిస్తూ చేసే కార్యక్ర మాల లెక్క పద్దుల్లో మరొకరు వేలెత్తి చూపకుండ నిజాయితీగా పనిచేస్తున్నారు. తమ చదువులు, అనుభవం మరొకరికి ఉపయోగపడాలని తాపత్ర యపడుతున్నారు. తమ సభ్యుల్లో ఎవరికి సమస్య వచ్చిన అందరూ ఐక్యమై పరిష్కరించేందుకు కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

కార్యాలయంలో నిత్యం హాజరు...

సంఘ కార్యక్రమాలు కొనసాగించుటకు ఏర్పాటు చేసుకున్న కార్యాలయానికి సభ్యులం దరూ రోజు హాజరవుతున్నారు. 2004లో 50 మంది సభ్యులతో సుధాకర్‌రెడ్డి, కురుమూర్తి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులచే సంఘం ఏర్పాటుచేసుకున్నారు. ప్రస్తుతం 180 మంది సభ్యులతో సంఘం కొనసాగుతుంది. విశ్రాంత ఉద్యోగులకు ప్రత్యేక సోంత భవనం కావలని ప్రభుత్వ జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించుకుం టున్నారు.



మహిళ ఉద్యోగికి లైవ్ సర్టిఫికెట్ దరఖాస్తు రాస్తున్న కోశాధికారి

సామాజిక కార్యక్రమాలకు తోడ్పాటు...

స్వచ్ఛంద సంస్థలు చేపట్టే సామాజిక కార్యాక్ర మాలకు విశ్రాంత ఉద్యోగులు తోడ్పాటును అంది స్తున్నారు. సుశీల నేత్రాలయం కర్నూల్ వారు చేపట్టే కంటి వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలకు వచ్చిన ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తు న్నారు. ఇతర సంస్థలు గ్రామాల్లో మండల కేంద్రంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల్లో పాల్గొంటున్నారు. అలాగే తోటి సభ్యులు ఎస్‌టీవో కార్యాలయంలో పడుతున్న ఇబ్బందులను తొల గించుటకు విరామం లేకుండా కృషి చేస్తున్నారు. ప్రతి పింఛన్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోని సినీయర్ సభ్యులను శాలువాలతో సన్మానం చేస్తూ ఎందులో మేము తక్కువ కాదని నిరుపిస్తున్నారు.

సంఘమే మాకు బలం



సంఘమే మాకు బలా న్ని ఇస్తుంది. నిత్యం సభ్యులతో గడుపుతు ఒకరి కష్టాలు మరొకరు తెలుసుకొని తగిన సూచనలు ఇచ్చుకుం టున్నాం. పిల్లల భవిష్యత్‌కు కావాల్సిన సమాచారం సేకరించి షేర్ చేసుకుంటున్నాం.

- కురుమూర్తి అధ్యక్షుడు, కొత్తకోట

సేవా కార్యక్రమాలు చేస్తాం



శరీరంలో సత్తువ ఉన్నంత వరకు సేవ కార్యాక్రమాలు చేయాలని ఉంది. మహిళ విశ్రాంత ఉద్యోగులకు ఎస్ టీవో కార్యాలయం నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుం డా చూస్తున్నాం. స్వచ్ఛంద సంస్థ లకు చేయూత సంఘం తరుపున సహకరిస్తాం.

- నరసింహ్మాగౌడు, కోశాధికారి, కొత్తకోట

ప్రత్యేక భవనం నిర్మించాలి

విశ్రాంత ఉద్యోగులకు ప్ర త్యేక భవనం ఉండాలి. ఉ ద్యోగం చేసేటప్పుడు ప్రభు త్వం ఎన్నో సేవలు చే యించకుంటుంది. ప్రతి మండల కేంద్రంలో భవనం అవసరం ఎంతో ఉంటుంది. ఆ దశగా ప్రభుత్వ ఆలోచించాలి.

- బాలస్వామి విశ్రాంత ఉద్యోగి, కొత్తకోట

మైనార్టీలకు రిజర్వేషన్ అమలు చేయాలి

● సుల్తాన్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు

లీడర్ వాయిస్



కొత్తకోట: ముస్లీంలకు విద్య, ఉద్యోగ నియమాకలల్లో 12 శాతం రిజర్వేషన్ అవసరమని ముఖ్య మంత్రి చంద్రశేఖర్ రావు ప్రకటించి నట్లుగా అమలు చేసి తీరాలి. ఎన్ని కల హామీ ప్రకారంగా 84 వేల ఉద్యోగాలల్లో ముస్లీంలకు ఇస్తానన్న మాటపై కట్టుబడి ఉండాలి. దయ నీయ స్థితిలో ముస్లీం కుటుంబాలు జీవిస్తున్నాయి. అన్ని పార్టీల నాయ కులు ముస్లీంలను ఓటు బ్యాంకుగా వాడుకొని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా ఉపాధి ఆవకాశాలు కల్పించాలి. 12 శాతం రిజర్వేషన్ ఇంక అమలులోకి రాలేదు. ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ వేయడానికి సిద్ధమైతుంది. దీంతో చదువుకున్న ముస్లీం నిరుద్యోగులకు నష్టం జరిగే ప్రమాదం ఉంది. టీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడెళ్ళ పాలనలో మైనార్టీలకు ఇచ్చిన హామీలు ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. ముస్లీంల బతుకులు మారినప్పుడే కేసీఆర్ చెపుతున్న బంగారు తెలంగాణ సాధ్యమవుతుంది. ముఖ్య మంత్రి తెలంగాణలో బంగారు బాటలు వేస్తున్నామని చెప్పుతున్నట్లుగా అచర ణలో కనబడడం లేదు. మైనార్టీ కార్పొరేషన్‌కు వెయ్యి కోట్లు కేటాయించి, విద్యా ర్థులందరికి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి. నైపుణ్యం గల యువతి యువ కులకు రాణిస్తున్న రంగంలో స్వయం ఉపాధి పొందడానికి షరతులు లేని బ్యాంకు రుణాలు అందించాలి. అలాగే అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరికి నెలకు మూడు వేలు భృతి చెల్లించాలి. 50 ఏళ్లు దాటిన వారికి వృద్ధాప్య ఫించన్లు ఇస్తూ, ఇండ్లు లేని వారిని గుర్తించి డబుల్ బెడ్ రూం ఇండ్లను కట్టించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ముస్లీంలకు ఐదెకరాల సాగు భూమి ఇచ్చి వ్యవసాయానికి బ్యాంకు రుణాలు ఇవ్వాలి.

ప్రజల ఇలవేల్పు శక్తి స్వరూపిణి అంబ భవాని

ఆధ్యాత్మికం

కొత్తకోట: మండల కేంద్రంలోని జాతీయ రహ దారి పక్కన ఉన్న దేవాలయంలో కొలువైన అంబ భవాని మాత ప్రజల ఇలవేల్పుగా విరా జిల్లుతున్నారు. ప్రతి శుక్రవారం అధిక సంఖ్యలో ప్రజలు అమ్మవారిని దర్శించు కుంటున్నారు. పూర్వం రాత్రి బావిలో స్నానం చేస్తున్న శాలివాహన బాలి కకు ఆకస్మాతుగా పూనకం వచ్చి నీటిలో తేలడుతున్న అమ్మవారి విగ్రహం కనిపించింది. అక్కడ ఉన్న ప్రజలు అ అమ్మాయి ద్వారానే విగ్రహాన్ని బయటకు తీయించి ప్రతిష్ఠించారు. కొన్నాళ్ళ తరువాత అమ్మవారు పట్టణానికి చెందిన వీరేశలిం గకు ప్రత్యక్షమై గర్భగుడి కట్టించి ప్రతిష్ఠించాలని వెంట బడింది. వీరేశలింగం ప్రస్తు తము ఉన్న ఆలయాన్ని నిర్మించి వేదపండితులచే అంబ భవాని మాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారని ఆలయ పూజారి ఆనంద్ కుమార్ తెలిపారు. అప్పటి నుంచి భవాని మాత వీరేశలింగం కుటుంబ దేవతగా చెప్పుకుంటారు. కానీ పట్టణ ప్రజలు అంబ భవాని మాతాను తమ ఇలవేల్పుగా దైవంగా కొలుస్తూ నిత్యం పూజలు చేస్తున్నారు.



ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు...

దసరా సందర్భంగా శరన్నవరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. ఆలయానికి రంగులు వేసి విద్యుత్ దీపా లతో అలంకరిస్తారు. తొమ్మిది రోజులు అమ్మవారు రోజు కోక దేవతగా దర్శనమిస్తారు. ఈ శరన్నవ రోజుల సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలా డుతుంది. దసరా పర్వదినంనా పట్టణంలోని వాహనా దారులు ముందు రోజు రాత్రి నుంచే వాహనాలను పూజలకు తీసుకోస్తున్నారు. ముగ్గురు పూజారులకు రోజంతా పూజ చేయడం పడుతుందంటే ఏన్ని వాహనాలు వస్తున్నాయో భవాని భక్తి ఎలాగు ఉందో ఇంట్లే అర్థం చేసుకొవచ్చు.

అమ్మవారు శక్తి స్వరూపిణి



ఆలయంలోని అంభ భవాని మాత శక్తి స్వరూపిణిగా ఖ్యాతి కెక్కి ప్రజల ఇలవేల్పు గా మారారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని సౌక ర్యాలు కల్పిస్తున్నాం. రహదారికి అందుబాటులో ఉన్నందున ఇతర ప్రాంతాల భక్తులు వస్తున్నారు.

- ఆనంద్ కుమార్ పూజారి, కొత్తకోట

వరి సాగు సందిగ్ధం

- వర్షాభావం, నీటి విడుదల ఆలస్యమే కారణం
- 60 వేలకు పైగా సాగవుతుందని వ్యవసాయాధికారుల అంచనా
- నేటికి 28 వేల ఎకరాల్లోనే మాత్రమే సాగు
- పెరిగిన ఆరుతడి పంటలు

వనపర్తి వ్యవసాయం: జిల్లాలో ఈ ఏడాది 60 వేల 17 ఎకరాల్లో వరిసాగు అవుతుందని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. అయితే సోమవారం వరకు జిల్లాలో కేవలం 28 వేల 107 ఎకరాల్లో మాత్రమే వరిసాగు చేపట్టారు. ఇందుకు ప్రధాన కారణం వర్షాభావం తలెత్తడం కాగా మరో కారణం కాలువలకు ఆలస్యంగా నీటిని విడుదల చేయడం. చాలా మంది రైతులు వరిసాగు చేసేందుకు నారుమడులు వేశారు. నీటి సౌలభ్యం లేక అవి ఎండుముఖం పట్టడంతో అలాగే వదిలేశారు. జూరాల, భీమా, రామన్‌పాడు ఆయకట్టు కింద కూడా ఈ ఏడాది వరిసాగు తగ్గింది. అమరచింత మండలంలో ఈ ఏడాది చెరుకు పంటపై రైతులు దృష్టిసారించారు. మండలంలో 700 ఎకరాల్లో అదనంగా చెరుకు సాగు చేపట్టినట్లు తెలుస్తుంది. వరిసాగు పెరిగే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు. ఈనెల చివరికల్లా 5 వేల నుంచి 10 వేల ఎకరాల్లో వరిసాగు కావచ్చని అధికారులు భావిస్తున్నారు.

పెరిగిన ఆరుతడి పంటలు...

జిల్లాలో ఈ ఏడాది ఆరుతడి పంటలు పెరిగాయి. మొత్తం లక్షా 80 వేల పైగా సాగు జరుగుతుందని అంచనా వేశారు. నేటి వరకు లక్షా 37 వేల ఎకరాల పైచిలుకు సాగైంది. వరిసాగు తగ్గగా ఆరుతడి పంటలు పెరిగాయి. అంచనాలను తలకిందులు చేస్తూ కంది సాగు చేశారు. 21 వేల ఎకరాల్లో మాత్రమే సాగవుతుందని అంచనా వేయగా 28 వేల 445 ఎకరాల్లో సాగు చేశారు. పెసర 1,485 ఎకరాల్లో అంచనా వేయగా 2,031 ఎకరాల్లో, మినుములు 295 ఎకరాల్లో సాగవుతుందని అంచనా వేయగా 1,511 ఎకరాల్లో సాగవుతోంది. వేరుశనగ 2,780 ఎకరాల్లో సాగవుతోందని అంచనా వేయగా 3,784 ఎకరాల్లో సాగైంది. కాగా మొక్కజొన్న, జొన్న, ఆముదం పంటలు మాత్రం తగ్గాయి.



వరి నాట్లు వేస్తున్న మహిళలు

రేపు వర్క్‌షాపు కార్యక్రమం

వనపర్తి విద్యావిభాగం: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ నెల 24న జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా (బాలికల)లో నేషనల్ గ్రీన్ కోర్ప్స్ ఒకరోజు వర్క్‌షాప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంధర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలల్లో పని చేస్తున్న నేషనల్ గ్రీన్ కోర్ప్స్ ఇన్ చార్జి ఉపాధ్యాయుని, ముగ్గురు విద్యార్థులను కార్యక్రమానికి తీసుకురావాలని సూచించారు. అంతేకాకుండా కుతూహలమున్న ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లో మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను తీసుకురావచ్చని తెలిపారు. వినాయక విగ్రహాలను తయారు చేయుటకు మెటీరియల్ నేషనల్ గ్రీన్ కోర్ప్స్ వారు ఇస్తారని, కార్యక్రమంలో పాల్గొన్న వారికి జిల్లా విద్యాశాఖ అధికారి నుంచి సర్టిఫికేట్ ప్రధానం చేయనున్నారని, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతుల ప్రధానం ఉంటుందని పేర్కొన్నారు.

క్రేజీ కల్చర్‌కు మంచి భవిష్యత్ ఉంది

- మత్స్యశాఖ కమిషనర్ సువర్ణ

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: క్రేజీ కల్చర్‌కు తెలంగాణలో మంచి స్కోప్ ఉందని దీనిపై రైతుల్లో టెక్నాలజీని పెంచాలని మత్స్యశాఖ కమిషనర్ సువర్ణ ఆదేశించారు. మంగళవారం ఆమె అన్ని జిల్లాల జిల్లా ఫిషరీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్రేజీ కల్చర్‌లో సెంటిఫిక్‌గా అబ్జర్వ్ చేయాలని, రికార్డుల మెయిన్ టైనింగ్ తప్పనిసరన్నారు. సీడ్ మాత్రం క్వాలిటీగా ఉండాలని సూచించారు. అనంతరం ఈ సంవత్సరం (2017-18) చేప పిల్లల పంపిణీలో జిల్లా టార్గెట్ ఎంత అని?, ఎన్ని చెరువుల్లో, కుంటల్లో కొత్త నీళ్ల వచ్చాయని, ఆ నీటి శాతం ఎంత అని అడిగి తెలుసుకున్నారు. చేప పిల్లల పెంపకానికి ఎన్ని ట్యాంకులు ఎంపిక చేశారని ప్రశ్నించారు.

జిల్లాకు 3కోట్ల 2లక్షల చేపపిల్లల టార్గెట్

మత్స్యశాఖ అధికారి ఖదీర్‌అహ్మద్ మాట్లాడుతూ 2017-18 సంవత్సరానికి గాను జిల్లా టార్గెట్ 3కోట్ల 26లక్షల చేపపిల్లల పంపిణీ టార్గెట్ ఉందన్నారు. వర్షాలు లేకపోవడం వల్ల ట్యాంకులు నిండలేదన్నారు. నిండిన ట్యాంకుల వివరాలు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను కోరినట్లు తెలిపారు. రిపోర్టు రాగానే ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. వీసీలో ఏడీఎఫ్ఓ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయంలో ఇ-ఆఫీస్ అమలు

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో త్వరలో ఇ-ఆఫీస్ అమలు చేయనున్నట్లు ఇందుకోసం ఈ-ఆఫీస్ వెబ్‌సైట్‌లో ఉన్న మెళకువలు తప్పకుండా నేర్చుకోవాలని విద్యాశాఖ కార్యాలయ సిబ్బందికి మహబూబ్‌నగర్ డీఈఓ సోమిరెడ్డి సూచించారు. మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో గల ఎన్ ఐసీ కార్యాలయంలో ఎన్ ఐసీ డీఐఓ ఆధ్వర్యంలో ఈ-ఆఫీస్ ట్రైనింగ్ ఏర్పాటు చేశారు. సిబ్బందితో పాటు, హాజరైన డీఈఓ సోమిరెడ్డి మాట్లాడుతూ ఈ-ఆఫీస్ అమలు చేయడంలో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఇన్ తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రారంభించబడుతుందని తెలిపారు. ఎవరిని చూసి నేర్చుకోవడం కాదు.. మొదట మననుంచే అన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది నేర్చుకోవాలని అన్నారు. ఈ-ఆఫీస్ అంటే పేపర్‌లా లాగిన్ టు లాగిన్ సంబంధిత అధికారులకు ఫైల్స్ మూవ్ కావడం అని తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సెక్షన్ ల సిబ్బంది (28 మందికి) ఈ-ఆఫీస్‌లో ఫైల్ సర్క్యులేట్ హ్యాండ్స్ ట్రైనింగ్ ఇచ్చారు.

కాటన్ సాగు పెరిగింది

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: 2014-15, 2015-16 చూసినట్లయితే ఈసారి 2017-18వ సంవత్సరం పత్తి సాగు గణనీయంగా పెరిగిందని వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పార్థసారథి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 17లక్షల హెక్టార్ల కాటన్ సాగు పెరిగిందన్నారు. మంగళవారం ఆయన ఆల్ మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మిబాయితో కలిసి అన్ని జిల్లాల వ్యవసాయ మార్కెటింగ్ శాఖల అధికారులతో ఈ రబీ కాలం పంట సాగుపై సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా (53శాతం) వచ్చిన వర్షాలలో కొన్ని ప్రాంతాల్లోని పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఈనెల, వచ్చే నెలల్లో ఏమైనా వర్షాలు రావొచ్చని దీంతో పంటలు మరోసారి ఊపిరి పీల్చుకుంటాయన్నారు. జిల్లావారీగా వేసిన పంటల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఏపంట ఎంత ప్రొక్యూర్‌మెంట్ అవుతుందని సంబంధిత అధికారులకు అడిగారు. కాటన్ ప్రొక్యూర్‌మెంట్‌ను బట్టి మార్కెట్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి రైతుకు ఆన్ లైన్ పేమెంటు జరుగుతుందని, ప్రతి ఒక్క రైతుకు బార్ కోడింగ్ వేసి గుర్తింపు కార్డును ఇవ్వాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.

90 హెక్టార్లలో కాటన్ సాగు

మహబూబ్‌నగర్ మదర్ జిల్లాలో మొత్తం 90హెక్టార్ల విస్తీర్ణంలో కాటన్ సాగు చేశారని వ్యవసాయ అధికారిణి సుచరిత తెలిపారు. జిల్లాలో అత్యధికంగా నారాయణపేట, మక్తల్, దేవరకద్ర, బాదేపల్లి నియోజకవర్గాల నుంచి కాటన్ అత్యధికంగా దిగుబడి కానుంది. అందుకు ఒక్క బాదేపల్లిలో మాత్రమే కాటన్ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ ఉందని, నారాయణపేట మక్తల్, దేవరకద్ర మార్కెట్‌యార్డులలో కూడా ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు మంజూరు నివ్వాలని మార్కెటింగ్ అధికారి భాస్కరయ్య కోరారు.

గుట్కాలు స్వాధీనం-కేసు నమోదు

పెబ్బేరు: మండల కేంద్రంలో సోమవారం రాత్రి ప్రధాన చౌరస్తాలో పాన్‌షాపులో విక్రయిస్తున్న గుట్కాలను స్థానిక ఎస్సై ఓడీ రమేష్ పట్టుకొని సీజ్ చేశారు. పాన్ షాపు నిర్వాహకులు కలెందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. నిషేధిత గుట్కాలను ఎవరైన విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

సీఎంఆర్ రైస్ ఈ నెలాఖరులో పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: సీ ఎంఆర్ (కస్టమ్స్ మిల్లింగ్ రైస్)ను ఈ నెల 31లోపు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.శివకుమార్‌నాయుడు ఆదేశించారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో సివిల్ సప్లయిస్, మిల్లర్ల యాజమాన్యంతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఒక్కో మిల్లు నుంచి ఎంత సీఎంఆర్ రైస్ రావల్సి ఉందని మిల్లుల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈనెల లోపు ఇవ్వకపోతే చర్యలు తప్పవని మిల్లర్లను హెచ్చరించారు. అలాగే హరితహారంలో భాగంగా మిల్లు ఆవరణల్లో 250 మొక్కలు నాటాలని ఆదేశించారు.

కందనూలుకు.. అవార్డుల పంట

కపిలవాయి లింగమూర్తికి దేవులపల్లి పురస్కారం



అవార్డు స్వీకరిస్తున్న కపిలవాయి లింగమూర్తి

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : ప్రముఖ కవి, శిలాశాసనాలు, సాహితీ పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి దేవులపల్లి రామానుజరావు శతజయంతి పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన ఆర్యశతకం, తిరుమలేశ శతకం, దుర్గా శతకం, కపిలవాయి గేయ ఖండికలు, కంకణ గ్రహణం, కుటుంబ గీత, శ్రీలక్ష్మీపురభజన కీర్తనలు, మహాక్షేత్రం మామ్మిళ్లపల్లి, పాలమూరు జిల్లా దేవాలయాలు, భైరవకోన మహత్యం, భాగవత కథాతత్వం, స్వర్ణ కంకణం, చూతపురి విలాసం, యక్షగానం, తడకనపల్లి రామయ్య కృతులు తదితర వంద పుస్తకాలు రచించారు. వాటిలో ఇప్పటికే 80 పుస్తకాల ప్రచురణ పూర్తయింది. ఆయన 1970లో నాగర్‌కర్నూల్ జాతీయ ఉన్నత పాఠశాలలో తెలుగు అధ్యాపక వృత్తిలో అడుగుపెట్టిన ఆయన పాలెం ఓరియంటల్ కళాశాలలోనూ పని చేస్తూ 1983లో ఉద్యోగ విరమణ చేశారు. ఈ నెల 24న హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ హాలులో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఆయన దేవులపల్లి పురస్కారాన్ని అందుకోనున్నారు.

వరించిన పురస్కారాలు

- 1995, జనవరి 16న తెలుగు విశ్వ విద్యాలయం వ్యవస్థాపక దితనోత్సవం సందర్భంగా గవర్నర్ కృష్ణకాంత్ నుంచి విశిష్ట పురస్కారం.
- 2001 సెప్టెంబర్ 13న బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారం
- 2001, నవంబర్ 10న సీపీ బ్రౌన్ సాహిత్య సత్కారం.
- 2004 జనవరి 7న తెలుగు అధికార భాషా సంఘం పురస్కారం
- రాష్ట్ర ఆవిర్భావం తరవాత ఉగాది విశిష్ఠ పురస్కారం
- 2017 ఆగస్టులో దేవులపల్లి రామానుజరావు శతజయంతి పురస్కారం

బిరుదులు

కవితా కళానిధి, పరిశోధన పంచానన, కవి కేసరి.

ఉత్తమ ఉపాధ్యాయుడు మంతటి నారాయణ

అచ్చంపేట : అచ్చంపేట మండలం పల్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మంతటి నారాయణ 2016 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. వచ్చే నెలలో దేశ రాజధాని ఢిల్లీల్లో వచ్చే నెల ఐదున ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ప్రశంసాపత్రంతో పాటు రూ.50 వేల నగదును బహుమతిగా స్వీకరించనున్నారు. రాష్ట్రంలో ప్రాథమిక విద్య నుంచి నలుగురు, ఉన్నత విద్య నుంచి ముగ్గురు మొత్తం ఏడుగురు ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వారిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ నుంచి ఒకే ఒక్కరుగా మంతటి నారాయణ ఉండడంపై విద్యావేత్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతం మన్ననూర్ గ్రామానికి చెందిన నారాయణ ఉపాధ్యాయ వృత్తిలో అలుపెరుగని సేవలందించి జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవడంతో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చింది.

అవార్డుల నారాయణ

పెద్దతాండ్ర పాడులో 1988లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన నారాయణ ఇప్పటివరకు దాదాపు 20కి పైగా అవార్డులను సొంతం చేసుకున్నారు.

1. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు - 2008
2. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు -2012
3. మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు - 2010
4. సేవా మిత్ర లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు -2012
5. గురు బ్రహ్మ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ స్టేట్ అవార్డు -2013
6. సేవారత్న లైఫ్‌టైం అచీవ్‌మెంట్ స్టేట్ అవార్డు - 2014
7. ఇందిరా ప్రియదర్శిని నేషనల్ అవార్డు - 2012
8. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవా పురస్కారం అవార్డు - 2012
9. గ్లోబల్ పీస్ అవార్డు - 2013
10. నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు -2013
11. సర్వేపల్లి పురస్కారం - 2014
12. మధర్ థెరిస్సా నేషనల్ అవార్డు - 2014
13. విద్యా శిరోమని అవార్డు -2015
14. ఎంవీఎల్‌టీ ట్రస్ట్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ గోల్డెన్ పికాక్ అవార్డు - 2015
15. గురుదేవోభవ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ నేషనల్ అవార్డు - 2015

బాధ్యతతో పనిచేయాలి



మంతటి నారాయణ : ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేసి నాణ్యమైన విద్యనందించినప్పుడే విద్యార్థుల తల్లి దండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఏర్పడుతుంది. అందుబాటులో ఉన్న వనరులతో పాటు విద్యాభిమానుల సహకారం తీసుకొని పాఠశాలల్లో సౌకర్యాలను సమకూర్చుకుంటే బాగుంటుంది. ప్రభుత్వం అందిస్తున్న వివిధ శిక్షణలు, వసతులను సద్వినియోగం చేసుకొని అంకిత భావంతో పని చేస్తే విద్యార్థులో చదువుపై ఆసక్తి పెంపొందుతుంది.

వికసించిన 'పద్మ'ం



- సింగోటం సీఎస్‌సీ నిర్వాహకురాలికి కేంద్ర పురస్కారం
- ఒక నెలలో మూడు కోట్లకు లావాదేవీలు

సింగోటం (కొల్లాపూర్ రూరల్) : కొల్లాపూర్ మండలంలోని సింగోటం గ్రామ పంచాయతీ కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ)కు దేశవ్యాప్త గుర్తింపు లభించింది. అత్యధిక లావాదేవీలను నిర్వహించినందుకు నిర్వాకురాలు పద్మ డిజిటల్ ఎక్స్‌లెన్సీ అవార్డుకు ఎంపికయ్యారు. ఆమె మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

వేలిముద్రల ద్వారా..

సర్పంచ్ ఇమ్మిడి శెట్టి వెంకటస్వామి సహకారంతో గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే సీఎస్‌సీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా సింగోటం గ్రామస్థులతో పాటు ఇతర గ్రామాల ప్రజలు వేలిముద్ర, ఆధార్ ద్వారా లావాదేవీలు నిర్వహించారు. పింఛన్లు, బ్యాంకు ఖాతాల నిర్వహణ, నగదు జమ, చెల్లింపులు, ఉపాధి వేతనాలు తదితర లావాదేవీలను ఆన్ లైన్లో నిర్వహించేందుకు ఈ కేంద్రం సహకరిస్తోంది. ఇలా ఒక్క నెలలోనే మూడు కోట్ల లావేదేవీలు నిర్వహించి రికార్డు సృష్టించారు. తక్కువ సమయంలో మొత్తం నాలుగున్నర కోట్ల లాదేవీలు నిర్వహించి కేంద్రం నిర్వహణలో దేశంలోనే అత్యున్నత స్థాయిలో ఇలిచారు. ఈ నేపథ్యంలో వారి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం నిర్వాకురాలు పద్మను జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక చేశారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఐదుగురు మహిళల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి చెందిన పద్మ ఒకరు కావడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 'దేశంలోనే నెంబర్ వన్ ' శీర్షికన గతంలో 'ఆంధ్ర జ్యోతి' ప్రచురించిన కథనాన్ని ఢిల్లీలోని సభా స్థలి వద్ద ప్రదర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు.

చాలా సంతోషంగా ఉంది

గ్రామస్థుల ఇబ్బందులు తొలగించేందుకు గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే సీఎస్‌సీ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. ఈ కేంద్రం నుంచి గ్రామ ప్రజలకే కాకుండా బయటి ప్రాంతాల ప్రజలకు ఉచితంగా సేవలు అందుతున్నాయి. మా సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పురస్కారాన్ని అందించడం సంతోషంగా ఉంది. కేంద్రాలను ప్రోత్సహించేందుకు ఇంటర్‌నెట్ బిల్లులను, నిర్వహణ ఖర్చులను ప్రభుత్వం భరించాలి.

- ఇమ్మిడి శెట్టి వెంకటస్వామి, సర్పంచ్, సింగోటం

డాక్టర్ వి.జయప్రకాశ్ కు.. దాశరథి పురస్కారం



పెద్దకొత్తపల్లి : మండలంలోని దేవల్‌తిర్మలాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ వన్నేజు జయప్రకాష్ దాశరథి రంగాచార్య స్మారక పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 24న సుదరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలగాణ సాహితీ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ మేరకు ఆయనుకు తెలంగాణ తెలుగు సాహితీ అకాడమీ నుంచి ఆహ్వానపత్రం అందింది.

నిరు పేద రైతు కుటుంబం

ప్రస్తుతం మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలుగు పండిట్‌గా పని చేస్తున్న ఆయన పేద రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లి దండ్రులు అలివేలమ్మ, వేణుగోపాల్. జయప్రకాష్ స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి వరకు చదువుకున్నారు. ఆరు నుంచి పదో తరగతి వరకు పెద్దకొత్తపల్లిలో చదివారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ ప్రాచ్య కాళాశాలలో ఇంటర్ మీడియట్‌లో చేరిన ఆయన ఎంఏ వరకు అక్కడే చదువుకున్నారు. తెలుగు పండిట్ శిక్షణను కూడా అక్కడే పూర్తి చేశారు.

దాశరథిపై విస్తృత పరిశోధన

వన్నేజు జయప్రకాశ్ దాశరథి రంగాచార్యపై పలు రచనలు చేశారు. దాశరథి సాహిత్య జీవిత ప్రస్థానం అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకులు ఎటుకూరి ప్రసాద్, ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, కేతు విశ్వనాథరెడ్డిల స్ఫూర్తితో దాశరథి రంగాచార్య నవలల పరిచయం, పరిశీలనపై పుస్తకాన్ని వెలువరించారు. తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు అకాడమీ వారికి దాశరథి రంగాచార్య మోనోగ్రాఫ్‌ను కూడా రచించారు.

గ్రామస్థుల హర్షం

వన్నేజు జయప్రకాశ్ దాశరథి రంగాచార్య పురస్కారానికి ఎంపికైన సందర్భంగా గ్రామ సర్పంచ్ వి.సత్యం, గ్రామస్థులు, స్నేహితులు, సన్నిహితులు హర్షం ప్రకటించారు. తల్లిదండ్రులు అలివేలు, వేణుగోపాల్ సంతోషం వ్యక్తం చేశారు.

ద్విచక్రవాహనాలు ఢీ ఇద్దరికి తీవ్రగాయాలు



గాయపడిన నవీన్

ఖిల్లాఘనపురం: మండల పరిధిలోని పర్వతాపురం శివారులో గల జాలుబావి సమీపంలో ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల మేరకు.... పర్వతాపురం గ్రామానికి చెందిన పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ద్విచక్రవాహనంపై హైదరాబాద్ వెళ్లేందుకు గ్రామం నుంచి పయనమయ్యాడు. ఘనపురం నుంచి ఇదే గ్రామానికి చెందిన గొల్లనవీన్‌కుమార్ అతని స్నేహితులతో కలిసి బైక్ పై వస్తున్నాడు. జాలుబావి సమీపంలో ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీ కొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీనివాస్‌రెడ్డికి తొడ భాగంలో ఎముక విరిగిపోగా నవీన్‌కుమార్‌కు కుడి పాదం పూర్తి విరిగిపోయింది. చికిత్స నిమిత్తం ఇరువురిని మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

తిమ్మాజిపేట తహసీల్దారుకు హరితమిత్ర అవార్డు



ఆర్‌డీవో చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న తహసీల్దారు సుదర్శన్‌రెడ్డి

తిమ్మాజిపేట: స్థానిక తహసీల్దారు సుదర్శన్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ ఆర్‌డీవో శ్రీనివాసులు హరితమిత్ర అవార్డును అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిహారం కార్యక్రమంలో చురుకుగా పాల్గొని మొక్కలు నాటడంలో కృషి చేసినందకుగాను అటవీశాఖ అధికారులు ఈ అవార్డును ఆర్‌డిఓ చేతుల మీదుగా ఇప్పించారు. తహసీల్దారుగా వచ్చిన కొద్ది నెలల్లోనే ఆయనకు ఈ అవార్డు రావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, కార్యాలయ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. హరిత హారంలో మొక్కలు నాటి, తనకు ఈ అవార్డు రావడంలో సహకరించిన మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంప్లాయీస్ యూనియన్ రిలే నిరాహార దీక్ష

వనపర్తిటౌన్: ఆర్‌టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్‌టీసీ డిపో ముందు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో కార్యదర్శి జేవి. స్వామి రీజనల్ నాయకులు శ్రీకృష్ణలు మాట్లాడుతూ 1.4.2017 నుంచి రావాల్సిన పేస్కేల్ వెంటనే అమలు చేయాలని పేస్కేల్ జరిగే లోపల ఐఆర్ 30శాతం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్‌టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఇవ్వాల్సిన యూనిఫాం వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో రవి, తిరుపతి, వివి రెడ్డి, సివి. రెడ్డి, నాగయ్యలు పాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న ఆర్‌టీసీ కార్మికులు

విద్యార్థుల సామర్థ్యాలపై దృష్టి సారించాలి

పాన్‌గల్: పాఠశాలలో విద్యార్థుల బోధనాసామర్థ్యాలపై ఉపాధ్యాయులు ప్రత్యేకదృష్టి సారించాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులచే పాఠాలు చదివించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భీమయ్య, సీఆర్‌పీ రాములు, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

రుబెల్లా వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోండి

పాన్‌గల్: మీజిల్స్, రుబెల్లా వ్యాధి నివారణ టీకాలను తప్పకుండా వేయించుకోవాలని పాన్‌గల్ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్‌రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కిష్టాపూర్, కిష్టాపూర్ తండా, రేమద్దులలలో టీకాలు వేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో భాస్కర్, హెల్త్ అసిస్టెంట్ రామచంద్రయ్య, సూపర్‌వైజర్ సంతోషమ్మ, ఏఎన్ఎం శైలజ, సరళ, సుమిత్ర, ఎస్తేరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

పాన్‌గల్: మండలంలో మరుగుదొడ్లు, ఇంకుడుగుంతల నిర్మాణాల లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని ఎంపీపీ వెంకటేష్‌నాయుడు అన్నారు. మంగళవారం నిర్వహించిన మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాలలో చేపడుతున్న మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు, హరితహారం కార్యక్రమాలపై గ్రామాల వారీగా చర్చించారు. బిల్లుల చెల్లింపులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బుసిరెడ్డిపల్లి, బొల్లారం సర్పంచులు వెంకటయ్యనాయుడు, సత్యనారాయణరెడ్డి, జిల్లా ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రెడ్డిని నిలదీశారు. అందుకు స్పందించిన ప్రత్యేకాధికారి వెంటనే కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు బిల్లులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ రవికుమార్, సింగిల్‌విండో చైర్మన్ బూజల బాల్‌రెడ్డి, ఎంపీడీవో ఆంజనేయులు, ఏపీవో రాములు, పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కళాకారుల ఉద్యోగాలను భర్తీ చేయాలి

పెబ్బేరు: రాష్ట్ర దేవదాయశాఖలో మంగళ వాయిద్యా కళాకారుల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర మంగళవాయిద్యా కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్ల అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పెబ్బేరు కన్యకాపరమేశ్వరీ ఆలయంలో జరిగిన మండల వాయిద్యా కళాకారుల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో చంద్రయ్య, నాగభూషణం, శ్రీనివాసులు, బీచుపల్లి, రమేష్, రాజు, గాలెన్న, రంగస్వామి, గోపాల్, సురేంద్ర,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

పెబ్బేరు: ప్రముఖ సినీ నటుడు రాజ్యసభ సభ్యుడు చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కస్తూర్బాగాంధీ విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. కేకు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్తాఖ్, బాషా, శివుడు, అశోక్, ముకుందా, రంగి, పురుషోత్తం, చెర్రి, వల్లి, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవులు

వీపనగండ్ల/చిన్నంబావి: పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరుతూ ఉద్యోగస్థులు సామూహిక సెలవులకై సిద్ధమయ్యారు. మంగళవారం సెప్టెంబర్ 1 నుంచి సామూహిక సెలవులు మంజూరి చేయాలని ఎంపీడీవో అఫ్జలోద్దీన్‌కు వినతిపత్రం అందించారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు, వారి కుటుంబాలకు సామాజిక భద్రత లోపిస్తుందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాకేష్, శ్రావణ్, రవి, వెంకటేష్, కవిత, కృష్ణయ్య, ఈశ్వరయ్య, ఎండీ. ఖరీఫ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

రేపు మండల స్థాయి క్రీడాపోటీలు

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి ఉన్నత పాఠశాలలో ఈ నెల 24 నుంచి మండలస్థాయి వాలీబాల్ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, కేతేపల్లి ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రవికుమార్‌లు తెలిపారు. ఈ క్రీడాపోటీలకు మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకావాలని కోరారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అండర్-17, 14 విభాగాలకు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. పోటీలకు ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థినీ, విద్యార్థులు బోనోఫైడ్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని వారు కోరారు. వివరాలకు 9618212282 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

చెరువు నీరు ఏటిపాలు

- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో సూగూరు రైతులు



అలుగులో వృథాగా పోతున్న నీరు (ఫైల్‌ఫోటో)

పెబ్బేరు రూరల్: మండలంలోని సూగూరు నల్లచెరువు నీరు ఏటిపాలు అవుతోంది. 10రోజుల క్రితం చెరువు ముందుభాగంలో ఉన్న కొంత మంది రైతులు వారి పంట పొలాలు ముంపునకు గురవుతాయనే ఉద్దేశ్యంతో అలుగును ధ్వంసం చేశారు. దీంతో ఎగువభాగం నుంచి వస్తున్న నీరంతా కిందివైపు కృష్ణనదిలోకి పోతుంది. చెరువుకు మిషన్ కాకతీయ పథకంలో మొదటివిడతలో దాదాపు కోటి రూపాయల విలువగల పనులు చేపట్టారు. ఈ నిధులలో చెరువుకట్ట అభివృద్ధి కాలువలకు లైనింగ్, రెండు అలుగుల నిర్మాణం చేపట్టారు. చివరకు అలుగు ధ్వంసం చేయడంతో ప్రభుత్వ ఆశయం నీరుగారిపోయింది. ఈవిషయంపై ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ పోలీస్‌లకు ఫిర్యాదు చేసిన నేటికి నిందితులను గుర్తించలేదు. ఈ అలుగు ధ్వంసం వల్ల చెరువులో 3 అడుగుల నీటి మట్టం తగ్గుతుంది. దీంతో సూగూరు రైతులకు నీటి కొరత ఏర్పడింది. గత మూడేళ్ళుగా అలుగును ఇదే విధంగా ధ్వంసం చేస్తున్న వారిని పట్టించుకోలేదన్నారు. అధికారులు వెంటనే ధ్వంసమైన అలుగునిర్మించి నీటిని అదుపు చేయాలని రైతులు కోరుతున్నారు.

నిందితులపై చర్య తీసుకోవాలి



సూగూరు చెరువు అలుగును ధ్వంసం చేసిన నిందితులను వెంటనే గుర్తించి కేసు నమోదు చేయాలి. నీరు వృథా కాకుండా అధికారులు స్పందించాలి

● ఎస్.షణ్ముకి, యువకుడు, సూగూరు

నీరు వృథా పోకుండా చర్యలు తీసుకుంటాం



సూగూరు అలుగు ధ్వంసం గురించి రెవెన్యూ పోలీసులకు సమాచారం ఇచ్చాం. నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం.

● నీలారెడ్డి , ఏఈ ఇరిగేషన్‌శాఖ, వనపర్తి

ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



శ్రీరంగాపురంలో బోనాలతో వెళ్తున్న బాలిక



వీపనగండ్లలో బోనాలు ఎత్తుకున్న మహిళలు

పెబ్బేరు: మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా పోచమ్మ బోనాల పండుగను ప్రజలు జరుపుకున్నారు. పోచమ్మ దేవతకు బోనాలు ఎత్తిభక్తిని చాటుతారు. భక్తులు మట్టి కుండలో అన్నం వండి దానిని పూలతో అలంకరించి మహిళలు నెత్తిన పెట్టుకొని ఆలయంకు వెళ్లి నైవేద్యం సమ ర్పిస్తారు. వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు. పిల్లలు, పెద్దలు ఆలయంకు వెళ్లి పూజలు నిర్వహించారు. మరుసటి రోజు కనుమ పండుగను జరుపుకుంటారు.

శ్రీరంగాపురంలో....

ప్రతిసారి శ్రావణ మాసంలో వచ్చే బోనాల పండుగ ఈసారి తర్వాత రావడంతో ప్రతి ఇంటిలో బోనాలతో మహిళలు పోశమ్మ గుడికి బారులు తీరారు. మండల కేంద్రమైన శ్రీరంగాపురం గ్రా మంలో డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బోనాలతో ర్యాలీ జరిపి డప్పులతో మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు తీసుకొని పోచమ్మ గుడికి వెళ్లారు. మండలంలో కంభళాపురం, వెంకటాపురం, నాగరాలు, తాటిపాముల, జానంపేట గ్రామాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.

పాన్‌గల్‌లో....

మండల కేంద్రంతో పాటు గోప్లాపూర్, రాయినిపల్లి ఆయా గ్రామాలలో మంగళవారం పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలతో బోనాలను సమర్పించి కోళ్లను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఏడాది నిర్వహించే బోనాల ఉత్సవాలలో భాగంగా ఆయా గ్రామాలలో అమ్మవారి ఆలయాలలో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు నిష్టతో బోనాలను ఎత్తుకొని గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి అమ్మవారి ఆలయంలో ప్రదక్షణలు చేసి నైవేధ్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచు సురేఖ రాముయాదవ్, ఎంపీటీసీ రాంచందర్‌యాదవ్, నాయకులు గాల్‌రెడ్డి, రాముయాదవ్, భాస్కర్‌రెడ్డి, రాంచందర్‌రావు, బాలరాజు, ఈశ్వర్‌లాల్ తదితరులు ఉన్నారు.

వీపనగండ్లలో.....

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో మంగళవారం బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వీపనగండ్లలో బోనాలను పూలమాల, కుంకుమ, పసుపు బొట్లతో అందంగా అలంకరించి పూజలు చేశారు. వీపనగండ్లలో ర్యాలీగా బయలు దేరి పోశమ్మ, కోట మశమ్మలకు నైవేద్యం సమర్పించారు. వర్షాలు కురువాలని, అందరిని చల్లంగా చూడాలని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావిలో....

మండలంలోని పెద్దదగడ గ్రామంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు ఊరేగింపుగా బోనాలను పోచమ్మ గుడికి తీసుకువెళ్లి కొబ్బరి కాయలు, కోళ్లు, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రా మంలో పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పెద్దదగడ సర్పంచు ప్రభావతమ్మ, మాజీ స ర్పంచు నరసింహ్మా, వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ ఇంద్ర సేనారెడ్డి, వెంకటేష్, కురుమూర్తి, చంద్రశేఖర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర : లై

పెబ్బేరులో కూరగాయల ధరలు

కిలోకు.. రూ.లలో..



టమాట	50	ఉల్లిగడ్డ	15
కాకరకాయ	20	బెండకాయ	20
ఆలుగడ్డ	20	క్యాబేజీ	20
క్యారెట్	30	దొండకాయ	20
బీట్‌రూట్	30	బీరకాయ	20
చెవులకాయ	20	బీన్స్	30
వంకాయ	20	చిక్కుడుకాయ-	40
పచ్చిమిర్చి	40		

పెబ్బేర్ మండల సమాచారం

తహసీల్దార్	- 9000101524
ఎంపీడీవో	- 8008901097
ఎంఈవో	- 9494307326
వ్యవసాయాధికారి	- 7288894329
పీఆర్ఏఈ	- 9440395245
ఏపీఎం	- 8790990705
ఎస్సై	- 9440795729
విద్యుత్ ఏఈ	- 9440813500
పశువైద్యాధికారి	- 7702771478
ఈజీఎస్ పీవో	- 7095504747
ఐఓఆర్‌డి	- 8464956562
సబ్‌స్టేషన్ల నెంబర్ల....	
ట్రాన్స్‌కో ఏఈ	- 9440813500
పెబ్బేరుసబ్‌స్టేషన్	- 7382605884
శ్రీరంగాపురం	- 7382605886
అయ్యవారిపల్లి	- 9542762369
సూగూరు	- 9542820396

ఇంటర్వ్యూ

మైనార్టీల అభ్యున్నతికి కృషి

● ఎండీ ముస్తాక్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు



పెబ్బేరు రూరల్: మండలంలో మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు మండల పరిషత్ కో అప్షన్ సభ్యుడు ఎండీ ముస్తాక్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

మైనార్టీల సంక్షేమాని కృషి చేశారు..?

మైనార్టీలకు ఆసరా పింఛన్లల ఒంటరి మహిళల పింఛన్లు అభ్యుదయకార్డులు షాదీ ముబారక్ తదితర సంక్షేమ పథకాల కోసం ప్రయత్నం చేస్తున్నాం.

మండల పరిషత్‌లో మైనార్టీ సమస్యలపై అధికారుల దృష్టికి తెస్తున్నారా...?

మైనార్టీలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న అధికారుల దృష్టికి తెస్తాం.

మైనార్టీలకు డబుల్ బెడ్‌రూం పథకం కోసం కృషి జరుగుతుందా..?

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి సహకారంతో మైనార్టీలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళ పథకం కోసం కృషి చేస్తాం.

స్కాటింగ్ ఆంగ్ల పరీక్షల్లో కేపీఎస్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభచాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొత్తకోట: మండల కేంద్రంలోని కొత్తకోట ప్యూపిల్స్ స్కూల్ విద్యార్థులు ఐఐయం బెంగుళూరు వారు నిర్వహించిన అంతర్జాతీయ స్కాటింగ్ ఆంగ్ల పరీక్షల్లో ప్రతిభచాటారు. మార్చి నెలలో ఆన్‌లైన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా పరీక్ష నిర్వహించారు. కాగా ప్రతిభ కనబర్చిన విద్యార్థుల సర్టిఫికేట్లను ఐఐయం బెంగుళూరు వారిచే రాగ మంగళవారం అందజేసి అభినందించారు. సర్టిఫికేట్లు అందుకున్న వారిలో సి. శ్రావ్య, వై. సాయి సుదీక్ష, అప్సా ముస్కాన్, ఎండీ. రెహాన్, జీ. కౌషిక్, వై. హర్షిని, కె. అఖిల్ రెడ్డి, కె. సన్‌దేశ్ వర్ధన్ (5వ, తరగతి), సి. అభినయ్, పి. శ్రిత, (6వ, తరగతి), బి. సాయి గౌతమ్ (7వ, తరగతి) ఉన్నారు. సర్టిఫికేట్ల పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణితో పాటు ఐఐయం ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

చేపల మార్కెట్‌ను పరిశీలించిన ఆర్డీవో చంద్రారెడ్డి

కొత్తకోట: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న చేపల మార్కెట్ షెడ్లను వనపర్తి ఆర్డీవో చంద్రారెడ్డి మంగళవారం పరిశీలించారు. చేపల మార్కెట్‌లో షెడ్ల నిర్మాణానికి మత్స్యకార్మిక శాఖ నుంచి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడారు. గ్రామ పంచాయతీ స్థలాన్ని తీర్మానం ద్వారా ఇస్తే చేపల మార్కెట్‌లో షెడ్లు నిర్మిస్తామని చెప్పారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ మల్లికార్జునరావు, సర్పంచు చెన్నకేశవరెడ్డి, సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సంజీవులు, బాబురెడ్డి, నాగన్న సాగర్, మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు రంగస్వామి, వార్డు సభ్యులు ఉన్నారు.

పంటలతో తెగుళ్లను నివారించాలి

మదనాపురం: ఆముదం, కంది పంటలలో తెగుళ్లను నివారించాలని కేవీకే శాస్త్రవేత్త రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దంతనూర్ గ్రామంలో ఆముదం పంటను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆముదం పంటకు ప్రస్తుతం దాసరి పురుగు, లద్దె పురుగుల బెడద సోకిందని అన్నారు. కావున రైతులు ప్రొఫినోఫాస్ లేదా థయోడికార్బ్‌ను తగినంత మోతాదులో నీటిలో కలిపి పిచికారి చేస్తే దాసరి పురుగు నాశనమవుతుందన్నారు.

ఘనంగా ఆర్‌బీవీఆర్ జయంతి వేడుకలు



ఆర్‌బీవీఆర్ చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న దృశ్యం

కొత్తకోట: మండల కేంద్రంలోని రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి జయంతి వేడుకలను రెడ్డి జాగృతి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జాగృతి వనపర్తి జిల్లా అధ్యక్షుడు హరీష్ రెడ్డి, మోహన్ రెడ్డి, వేముల శ్రీనివాసులు రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ , సురేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, అక్షయ్, మారుతిరెడ్డి ఉన్నారు.

ఆత్మకూర్: రాజ్‌బహదూర్ వెంకట్రామిరెడ్డి 149వ జయంతిని మంగళవారం ఆత్మకూర్‌లో రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ గాంధీచౌక్‌లోరాజ్‌బహదూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలోరెడ్డి జాగృతి నాయకులు మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పాల్గొన్నారు.

తట్టు, రూబెల్లా టీకా నివారణ ర్యాలీ

పెద్దమందడి: మండలంలో తట్టు, రూబెల్లా టీకా నివారణ ర్యాలీ పాఠశాల విద్యార్థులు చేపట్టారు. వ్యాధినిరోధక శక్తి పెంపొందించేందుకు టీకాలు ఉపయోగపడతాయని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే చిట్టెం రామోహన్‌రెడ్డి



గొర్రెల మంజూరు పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూర్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిట్టెంరామోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మార్కెట్ యార్డు ఆవరణలో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పట్టణంలో 46 యూనిట్లకు గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీల, కులమతాలకు అతీతంగా సీఎం కేసీఆర్ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధిలో దూసుకెళ్తున్నారని ఆయన అన్నారు. గొల్ల యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ఉచితంగా గొర్రెలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ పంపిణీలో పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు అందించిన ఘనత తమ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గొర్రెలు పొందిన లబ్ధిదారులు వాటిని సంరక్షించుకుని రెట్టింపు గొర్రెలు అయ్యే విధంగా చూసుకోవాలని ఆయన కోరారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రతి ఒక్కరు కలిసి రావాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధిని చూసి మిగిలిన రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఆయన అన్నారు. కులవృత్తులకు పెద్దపీట వేసివారి అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహన్, మార్కెట్ చైర్మన్ హెచ్‌బీ రాజేందర్‌సింగ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, డాక్టర్ వెంకటేష్, నిర్మల, ఖాజామహిమూద్, అనిల్‌గౌడ్, ఎంపీటీసీ వెంకట్‌నర్సింహ్మారావు, రామోహన్ శెట్టి, రియాజ్, మాసన్న, మురళీధర్‌రావు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిని కలిసిన ఐఎఫ్‌టీయూ నాయకులు



మంత్రి కడియం శ్రీహరికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఆత్మకూర్: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ సమస్యలపై మంగళవారం హైదరాబాద్‌లో ఐఎఫ్‌టీయూ నాయకులు రాష్ట్ర విద్యా శాఖ మంత్రిని కలిసి వివరించారు. కస్తూర్బాలో పని చేస్తున్న వారిని పర్మినెంట్ చేసికనీస వేతనాలు పెంచాలన్నారు. 8 గంటల పనిదినం, వారానికి ఒక సెలవు, ప్రసూతి సెలవులను మంజూరుచేయాలని కోరారు. విద్యాలయాల్లో సామాజిక భద్రత కల్పించి ప్రతివిద్యాలయానికి ఇద్దరు ఏఎన్ఎంలను నియమించాలని కోరారు. బోధనేతర సిబ్బందికి చట్టబద్ధంగా పని కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. న్యాయబద్ధమైన అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరగా మంత్రికడియం శ్రీహరి సానుకూలంగా స్పందించినట్లు ఐఎఫ్‌టీయూ నాయకులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ, వనపర్తి, ఆత్మకూర్, అమరచింత ఐఎఫ్‌టీయూ న్యూడెమోక్రసీ నాయకులు అరుణ్‌కుమార్, అంబదాస్, హనుమంతు, సీ.రాజు, అరున, వర్కర్‌లు షహెద్, మంగమ్మతో పాటు తెలంగాణ ప్రగతి శాల కస్తూర్బాగాంధీ విద్యాలయ, కాంట్రాక్టు వర్కర్స్ నాయకులు పాల్గొన్నారు.

'బీడీ కార్మికుల గృహ నిర్మాణ వ్యయం పెంచాలి'

అమరచింత: కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు గృహ నిర్మాణానికి మంజూరు చేసిన రూ. లక్ష 50 వేలను రూ.5 లక్షలకు పెంచాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు సూర్యం, కేంద్ర మంత్రి కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయకు వినతి పత్రం అందజేశారు. తహసీల్ నుంచి ఇచ్చే పొజిషన్ సర్టిఫికెట్ ఇది వరకు గృహం లేదని నిర్ధారణ గ్రామ/ మున్సిపాలిటీ అనుమతి పత్రం వంటి తదితర నిబంధనలు తొలగించి బీడీ కార్మికులు ఇళ్లు మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు ప్రత్యేకంగా వ్యయాన్ని మంజూరు చేయాలని కోరారు.

ఘనంగా బోనాల పండుగ



పెద్దమందడిలో బోనం ఎత్తుకున్న మహిళలు

అమరచింత: మండల కేంద్రంలో వెలసిన పోచమ్మ దేవతకు కులమతాలకతీతంగా గ్రామంలోని భక్తులు కోళ్ళ, పొటేళ్లను, బోనాలను నైవేద్యంగా అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కురువ యాదవులు పోచమ్మకు ఆచారం ప్రకారం మన పక్క రాష్ట్రమైన కర్ణాటకలోని రాయిచూర్ నుంచి తీసుకొచ్చి పూలను పట్టణ పురవీధులగుండా ఊరేగించి పోచమ్మకు సమర్పించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కురువ యాదవులు మేస్త్రీ రాములు, జింకమణ్యం, గోపాల్‌యాదవ్, తిరుమలేష్, కృష్ణయ్య, ఎల్‌ఐసీ రాజన్న, చెన్నప్ప, సాయన్న పాల్గొన్నారు.

పెద్దమందడిలో...మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలను నిర్వహించారు. గ్రామాల్లో మహిళలను వీధుల గుండా అమ్మవారి బోనంతో ఊరేగింపు నిర్వహించారు.

కొత్తకోట: మండలములో ముక్కార్లె బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కొత్తకోట, మిరాసిపల్లి, సంకిరెడ్డిపల్లి, పాలెం, ముమ్మళ్లపల్లి, రాయినిపేట, రామకృష్ణాపూర్, అప్పరాల గ్రామాలల్లో గ్రామ దేవతగా ఉన్న పోచమ్మ తల్లికి మహిళలు నైవేద్యం సమర్పించారు.

అమరచింత: పద్మశాలిల కులదైవం అయిన మద్దేశ్వరి ఉత్సవాలు పట్టణకేంద్రంలోని పద్మశాలిలు ఘనంగా నిర్వహించారు. భక్తమార్కండేయ ఆలయం నుంచి మద్దేలేశ్వరీ బోనాన్ని ఊరిగించిన అనంతరం మద్దేలేశ్వరీ ఆలయంలో ఉంచారు. కార్యక్రమంలో దేవరకొండలచ్చన్న, కొంగరిభాస్కర్, ఎంపీటీసీ విష్ణు, చింతన్న, వెంకటస్వామి, శ్రీధర్, పద్మశాలిలు ఉన్నారు.

సినిమా గైడ్



పరమేశ్వరి: ఫిదా
భవాని : జయదేవ్
శ్రీదేవి : మాయమాల్

ఆత్మకూర్
హైటెక్: ఫిదా

మదనాపురం కూరగాయల ధరలు



టమాట	60	వంకాయ	40
కాకరకాయ	60	పచ్చిమిర్చి	80
ఆలుగడ్డ	30	ఉల్లిగడ్డ	16
క్యారెట్	80	బెండకాయ	40
బీన్స్	80	క్యాబేజి	40
బీట్‌రూట్	60	దొండకాయ	40
చెవులకాయ	50	బీరకాయ	60

మదనాపురం మండలాధికారులు

తహసీల్దార్	- 9100904738
గిర్దావర్	- 9848464658
ప్రభుత్వ వైద్యాధికారి	- 9703810854
పశువైద్యాధికారి	- 7702771305
ఎస్సై	- 9652075545
రైల్వే స్టేషన్	- 08545-224147
ఎంపీడీవో	- 8008901095
వ్యవసాయాధికారి	- 7288894323
సీఐ	- 9440795737
ఏఈ పంచాయతీరాజ్	- 9440786555
ఏఈ విద్యుత్	- 9440813499

'కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి'

ఆత్మకూర్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గణేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ పథకం అమలు కావడం లేదని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కళాశాలలో నిరసన తెలిపారు. అనంతరం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యారంగాన్ని అభివృద్ధి పరుస్తానని చెప్పి వారు హామీ ఇచ్చిన కేజీ టూ పీజీ విద్యను నేటికి అమలు కాలేదని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్,రమేష్, శివ, ముని, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలి'

కొత్తకోట: నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని తాపీ కార్మికులు మంగళవారం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆశన్న యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజలకు గతంలో మాదిరి తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ మల్లికార్జునరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నిక్సన్, జనార్ధన్ సాగర్, కృష్ణ సాగర్, దుప్పటి శ్రీనువాసులు, వెంకటయ్య, బాలరాం, చంద్రాయుడు తదితరులు ఉన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

క్రమశిక్షణతో మెలగాలి

- ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. అశోక్‌రెడ్డి
- ప్రారంభమైన ప్రథమ సంవత్సరం తరగతులు

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలోకి అడుగుపెట్టిన మెడికో విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఇష్టపడి చదివితేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ డా.అశోక్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మంగళవారం ఓరియెంటేషన్ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత మొట్టమొదటి వైద్య కళాశాల ఇదని, రాష్ట్రంలో ఎన్నో వైద్య కళాశాలలున్నప్పటికీ తమ కళాశాలను ఎంపిక చేసుకోవడంపై విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. బాగా చదువుకొని అటు కళాశాలకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాంకిషన్ మాట్లాడుతూ వైద్య వృత్తి సేవాదృక్పథంతో ముడిపడి ఉందని, ధనార్జన కాకుండా సేవ చేయాలనే భావన ఉన్నవారే ఈ వృత్తికి అర్హులన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రిన్సిపాల్ డా.సునందిని, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డా.ఉషారాణి, బయోకెమిస్ట్రీ హెచ్‌వోడీ డా.సుజాతరాణి, అనాటమి హెచ్‌వోడీ డా.నవకళ్యాణి, కమ్యూనిటి మెడిసిన్ డా.కిరణ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డా. అశోక్‌రెడ్డి

● ప్రారంభమైన ప్రథమ సంవత్సరం తరగతులు...: ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మంగళవారం నుంచి తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిధులు జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులతో హిప్పోక్రెటిక్ ప్రమాణం చేయించారు. కుల, మత, వర్గ, లింగ భేదాల్లేకుండా సేవా దృక్పథంతో పనిచేస్తామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. కళాశాలకు సంబంధించిన అంశాలను కమ్యూనిటి మెడిసిన్ డా. కిరణ్ వివరించారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

వనపర్తి: తెలుగు పద్యం నేర్చుకోకపోవడంతో ఉపాధ్యాయుడు మందలిస్తూ కొట్టడంతో ఈ నెల 17న కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం శేరిపల్లికి చెందిన 3వ తరగతి విద్యార్థి ఆనంద్(11) చికిత్స పొందుతూ మృతిచెందాడు. 4 రోజులు పాటు మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు. కాగా బాలుడికి 80శాతం కాలిన గాయాలు కావడంతో పరిస్థితి విషమించింది. దీంతో రెండు రోజుల క్రితం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. సోమవారం అర్ధరాత్రి ఆనంద్ మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. దీంతో శేరిపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. కాగా జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు, ఆర్డీవో చంద్రారెడ్డి బాలుడి తల్లిదండ్రులను పరామర్శించి, కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా ప్రభుత్వం నుంచి రూ. లక్షా, 50వేలు ఎక్స్‌గ్రేషియా, మృతుడి సోదరుడికి విద్యావలంటీర్‌గా అవకాశం కల్పిస్తామన్నారు. తల్లిదండ్రుల విన్నపం మేరకు గొర్రెల పథకంలో రెండు యూనిట్లు మంజూరు చేయడానికి అధికారులు అంగీకరించారు.



ఆనంద్ (ఫైల్)

విద్యుత్ కార్మికుల ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న రాంచందర్‌నాయక్

పాలమూరు: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులందరు నిజం తెలుసుకుని సంఘం నాయకుడిని ఎన్నుకోవాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా 1104 అధ్యక్షుడు రాంచందర్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబ్‌నగర్‌ల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ దగ్గర 200మందితో చేపట్టిన కార్మికులర్యాలీని ఆయన జెండాఊపి ప్రారంభించారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ సంస్థల పరిరక్షణతోపాటు, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, పొరుగుసేవల సిబ్బందిని క్రమబద్ధీకరించాలన్నారు. సకాలంలో 2018నూతన వేతనాల సాధనతోపాటు ఒకే సంస్థలో పనిచేసే ఉద్యోగులందరికి ఒకేమాస్టర్ స్కేల్ వర్తింపచేయాలన్నారు. ఎన్నో ఏళ్లనుంచి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరరించాలని టీటప్‌ను ఏర్పాటు చేసి ఐక్యపోరాటం చేసిన ఘనత 1104యూనియన్ కే దక్కిందన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్మికసంఘాలతో కార్మికులకు నష్టం ఉందన్నారు. ర్యాలీలో రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు పాండునాయక్, శ్రీనివాసులు, స్వామి, కె.విజయభాస్కర్, సాయిక్రిష్ణ, బి.మురళీధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో కండక్టర్ మృతి

మహబూబ్‌నగర్ టౌన్: నాగర్‌కర్నూల్ ఆర్టీసీ బస్సులో మంగళవారం షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహించే కృష్ణకుమార్ మృతి చెందాడు. కృష్ణకుమార్ నాగర్‌కర్నూల్‌లో బస్సు ఎక్కి మహబూబ్‌నగర్ వచ్చాడు. బస్సు బస్టాండ్‌కు చేరిన తర్వాత ప్రయాణికులందరు దిగినా ఇతను దిగకపోవడంతో నాగర్‌కర్నూల్ డిపో బస్సు కండక్టర్ సునంద లేపేందుకు ప్రయత్నించగా కదలకపోవడంతో డ్రైవర్ చంద్రశేఖర్‌రెడ్డికి తెల్పగా ఆయన వచ్చి చూసి కృష్ణకుమార్ గుండెపోటుతో చనిపోయి ఉంటాడని నిర్ణయించుకొని మహబూబ్‌నగర్ డీఎంకు తెలిపారు. అనంతరం స్థానిక రెండవ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసునమోదు చేసుకొని జిల్లా ఆస్పత్రికి తరలించారు. కృష్ణకుమార్ స్వగ్రామం వీపనగండ్ల మండలమని షాద్‌నగర్ లో ఉద్యోగం చేస్తున్నాడని వారం సెలవుఉండడంతో సొంతూరు వచ్చాడని ఆ రోగ్యం బాగాలేక పోవడం తో ఆస్పత్రిలో చూపించుకోవాలనే ఉద్దేశంతో మ హబూబ్‌నగర్ వెళ్లినట్లు బంధువులు పేర్కొన్నారు.



సీటులోనే చనిపోయిన కృష్ణకుమార్

రైలు కింద పడి యువకుడి మృతి

గద్వాలక్రైం : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మంగళవారం రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు మృతి చెందినట్లు రైల్వేహెడ్‌కానిస్టేబుల్ ముజబూర్ రహిమాన్ తెలిపారు. ఆయన కథనం మేరకు. గద్వాల పట్టణంలోని హౌసింగ్ బోర్డుకు కొంతదూరంలో మంగళవారం రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు మృతి చెందాడన్నారు. మృతుడి వయసు దాదాపు 25 సంవత్సరాలుంటుందన్నారు. వివరాలకై తమను (9966444427) సంప్రదించాలని ఆయన కోరారు.



గుర్తు తెలియని యువకుడి మృతదేహం

మిషన్ భగీరథ పనుల్లో వ్యక్తి మృతి

కల్వకుర్తి రూరల్ : మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల్లో ప్రమాదవశాత్తు పైప్ మీద పడటంతో క్రేన్ ఆపరేటర్ మృతి చెందిన ఘటన మంగళవారం నాగర్‌కర్నూల్‌జిల్లా కల్వకుర్తి మండలం సుద్దకల్ గ్రామంలో చోటు చేసుకుంది. కల్వకుర్తి ఎస్సై డి.జలందర్‌రెడ్డి వివరా ల మేరకు ఉత్తరప్రదేశ్‌లోని నవీనగర్‌మెదిపూర్ ప్రాంతానికి చెందిన సోను యాదవ్(30) సాయి బాలాజి ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్‌లో క్రేన్ ఆపరేటర్‌గా పనిస్తున్నాడు. మంగళవారం ప్రమాదవశాత్తు పైప్‌లైన్ పనుల్లో భాగంగా పైప్ సోనుయాదవ్ తలపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడని పేర్కొన్నారు. పంచనామా నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం మృత దేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



సోనుయాదవ్ మృతదేహం

పీఎల్ఆర్ పథకాన్ని విభజించాలి

- పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవాచారి

నారాయణపేటటౌన్: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండుగా విభజించి, పాలమూరు ఎత్తిపోతలను ఫేజ్ -1 కింద చేపట్టాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం.రాఘవాచారి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్‌జిల్లా నారాయణపేటలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి సరాఫ్ కృష్ణ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం స్థలం మార్చి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి చేపట్టిన భాగాన్ని ఫేజ్ -2 గా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంచేసి భూముల ముంపును నివారించి రైతాంగాన్ని కాపాడాలన్నారు. పాలమూరు పథకంలో నార్లపూర్ నుంచి డిండి పేరిట నీటిని తరలించడాన్ని ఆపాలని, కృష్ణానీరు తరలించడం అవసరమైతే శ్రీశైలంకన్నా నాగార్జున్ సాగర్‌లో ఎక్కువ నీరుంటుంది కనుక అక్కడినుంచే నల్గొండకు తరలించాలన్నారు. నిర్మాణం చివర్లలో ఉన్న కల్వకుర్తి భీమా, నెట్టెంపాడ్, కోయిల్ సాగర్ పథకాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. కృష్ణా నీటిని రాష్ట్రంలో మళ్లీ పంచి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు తగిన వాటా కల్పించడంతోపాటు అమలు కోసం చట్టబద్ద వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. పాత ఎత్తిపోతల పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయకుండా కొత్త పథకం స్థల మార్పిడిచేసి అనేక వివాదాలు, సమస్యలు, ఆందోళనకరపరిస్థితులను ప్రభుత్వమే కల్పించిందన్నారు. నారాయణపేట రైతాంగం సాధించుకున్న జీఓ 69ను అమలుపరచాలని పోరాడుతున్నారన్నారు. సాగునీటి వివరాల ప్రకారంగా నల్గొండ జిల్లాకు ఎక్కువ నీరందించింది. సాగునీరందే భూముల శాతం 41కాగా నల్గొండ జిల్లాలో 75శాతం భూమికి నీటిని అందిస్తుంది. అదే రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలకు కాగితాల మీద 21, 13 శాతం భూములకు నీటిని అందిస్తున్నట్లు సృష్టిస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్నీ మండల కేంద్రాల్లో ఈనెల 28న ధర్నాలు చేపట్టడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో సరాఫ్ కృష్ణ, జిల్లా సాధన సమితి కన్వీనర్ మనోహర్ గౌడ్, కృష్ణ భగవాన్ , సీపీఐ, సీపీఎం నాయకులు రాము, కాశీనాథ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మండల స్థాయి క్రీడాపోటీలు

కోడేరు: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పీఈటీ కృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14నుంచి 17 ఏళ్లలోపు బాల, బాలికలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	5000
కందులు	5050
వరి(1010రకం)	1450
మొక్కజొన్న	1410

మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ కోట్ల సురేందర్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో ఆటల పోటీలను సర్పంచ్ కోట్ల సురేందర్ ప్రారంభించారు. ఈ ఆటల పోటీల్లో కొండూరు, జటప్రోల్, గోపాలపురం గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎర్రశీను, కృపవరం, ఉపాధ్యాయులు సురేందర్‌గౌడ్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

సోమశిలలో రజక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



కేతూరి నారాయణ

సోమశిల(కొల్లాపూర్ రూరల్): మండల పరిధిలోని సోమశిల గ్రామంలో మంగళవారం రజక సంఘం నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐటిక్యాల బండాలయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు నరసింహల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా కేతూరి నారాయణ, ఉపాధ్యక్షుడిగా చిన్న వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా చిన్న, ప్రచార కార్యదర్శిగా రాజశేఖర్, కార్యదర్శులుగా రాములు, వెంకటన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కేతూరి నారాయణ మాట్లాడుతూ రజకులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో రజకులకు పెద్దపీట వేయాలని కోరారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా చంద్రశేఖర్



చంద్రశేఖర్‌గౌడ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న గాజుల శ్రీనివాస్‌గౌడ్

పెద్దకొత్తపల్లి: నాగర్‌కర్నూల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కట్టా చంద్రశేఖర్ గౌడ్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచినందుకు బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్, నగేష్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల రిలే దీక్ష

కొల్లాపూర్ రూరల్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కొల్లాపూర్ డిపో ముందు ఆవరణలో ఒక రోజు రిలే దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. మహిళా సిబ్బందికి ప్రత్యేక చార్ట్‌ను రూపొందించాలని పేర్కొన్నారు. అలాగే అద్దె బస్సులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో డిపో కార్యదర్శి శశిగౌడ్, కృష్ణానాయక్, వెంకటస్వామి, ఖాజ, ఘని, సాయి, ఈశ్వర్, రహమాన్, రవిందర్, కురుమయ్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వారధి.. ఏడీ కట్టే సారథి!

- ఎంగంపల్లి వాగుపై ప్రజల కష్టాలు



రోడ్డుపై పారుతున్న వాగు నీరు

పెంట్లవెల్లి: ఎంగంపల్లి వాగుపై వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నా పట్టించుకునే నాథుడే కనిపించడంలేదు. దీంతో ఆ రహదారిపై వంతెన లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు గ్రామీణులు. అధికారులు, పాలకులు అదే రహదారిపై తిరుగుతున్నా వంతెన గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. వర్షాలకు వాగులు పొంగితే గ్రామాల నుంచి మండల కేంద్రానికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి పోవాల్సి వస్తోందంటున్నారు. మండల కేంద్రానికి సమీపంలో మల్లేశ్వరం, ఎంగంపల్లి గ్రామాలకు వెళ్లే దారిలో ఏండ్ల తరబడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వాగుపై శ్రీవారి సముద్రం నుంచి విడుదలయ్యే నీరు వేసవి, వర్షాకాలం అన్న తేడా లేకుండా నిత్యం రహదారిపై పారడంతో పాకర ఏర్పడి పాదచారులు, వాహదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అలాగే పంట పొలాలకు వెళ్లే రైతులు రాత్రి వేళల్లో పారుతున్న నీటిపై నడుచుకుంటు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా చొరవచూపి తమ కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

వంతెన నిర్మించాలి



రహదారిపై వంతెన లేకపోవడంతో పంట పొలాలకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్లాలి.శ్రీవారి సముద్రం నుంచి నిత్యం రోడ్డుపై నీరు పారడంతో పొలం దగ్గరకు పోయేందుకు, వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులువంతెన నిర్మించాలి.

\- ఎర్ర శ్రీను

వర్షం వస్తే ఇబ్బంది



వర్షాకాలం వచ్చిందంటే మండల కేంద్రానికి వెళ్లాలంటే వంతెన ఎత్తు లేకపోవడంతో రోడ్డుపై పారుతున్న నీటి వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. చాలాసార్లు రోడ్డుపై ఉన్న గుంతలు కనపడక ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి.

\- హరిప్రసాద్, మల్లేశ్వరం

దళితులకు మూడెకరాల భూమి పంపిణీ ఎక్కడ

- టీ మాస్ జిల్లా నాయకుడు ఈశ్వర్

కొల్లాపూర్ రూరల్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే దళితులను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గాలికి వదలివేశారని టీ మాస్ జిల్లా నాయకుడు డి.ఈశ్వర్ ఆరోపించారు. మంగళవారం ఆయన కొల్లాపూర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలు నీటి బుడగల్లా మిగిలిపోయాయన్నారు. దళితులకు ఎక్కడ మూడు ఎకరాల భూ పంపిణీ చేశారని ఆయన ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే దళితుడిని మొదటి ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు ప్రాజెక్టుల్లో ఎక్కువ శాతం దళితులు, బడుగులు నిర్వాసితులు అవుతున్నా ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక అభివృద్ధి కోసం టీ మాస్ ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధం అవుతున్నట్లు ఆయన వివరించారు.

గాయకుడు, రచయిత ముస్తఖీమ్‌కు సన్మానం



ముస్తఖీమ్‌ను సన్మానిస్తున్న సిధారెడ్డి

కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ పట్టణం కేంద్రానికి చెందిన గాయకులు, రచయత ఎం.డి ముస్తఖీమ్‌కు ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జాగృతి కవితాంజలి కార్యక్రమంలో ఘన సన్మానం చేశారు. గాయకులు, రచయత ఎం.డి ముస్తఖీమ్ స్వయంగా రచయతే కాక గాయకుడు అని వక్తలు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం కవులు, రచయతలకు పెద్ద పీట వేస్తోందన్నారు. గాయకులు, రచయత ఎం.డి ముస్తఖీమ్‌కు తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ ప్రముఖ కవి నందిని సిధారెడ్డి చేతుల మీదుగా శాలువా, పూలమాలలువేసి ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో తెలుగు సాహిత్య అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనచారి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి, సాహిత్య విభాగపు కన్వీనర్ వేముల నారాయణ, మిరియాల పావని, స్వాతిరెడ్డి, తదితరులు ఉన్నారు. సన్మానం పొందడం సంతోషంగా ఉందని ముస్తఖీమ్ అన్నారు.

అందుబాటులో జింక్ సల్ఫేట్

- మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు

కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ మండల రైతులకు జింకు సల్ఫేట్ అందుబాటులో ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి సి.నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 7.26 మెట్రిక్ టన్నుల జింక్ సల్ఫేట్ వచ్చిందని పేర్కొన్నారు. 10 కేజీల బ్యాగు మీద 100 రూపాయలను రాయితీ ఇస్తాయని ఆయన వివరించారు. జింక్ సల్ఫేట్ కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకంతో పాటు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో మండల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద తీసుకువచ్చునని ఆయన పేర్కొన్నారు. వరిలో జింకును వాడే రైతులు నాటుకు 48 గంటల ముందు వేసుకోవాలని ఆయన సూచించారు.

'విద్యార్థులందరికీ రుబెల్లా టీకాలు వేయాలి'



విద్యార్థులకు టీకాలు వేస్తున్న డాక్టర్ రవికుమార్

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని సాతాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వైద్యాధికారులు మంగళవారం రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ రుబెల్లా టీకాలను 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు కచ్చితంగా వేయించాలన్నారు. ఈ టీకాలవల్ల తట్టులాంటి వ్యాధులు దరిచేరవని పేర్కొన్నారు. తల్లిదండ్రులంతా తమ పిల్లలకు తప్పని సరిగా రుబెల్లా టీకాలు వేయించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు రవికుమార్, కవిత, హెచ్ఎం యూసుఫ్, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

వనపర్తి: పద్మశాలి సంక్షేమ సేవా సమితి కార్యాలయంలో మంగళవారం పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. పట్టణ అధ్యక్షుడు కడదాసు చెన్నయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ట్రస్టు ఛైర్మన్ రావిరాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నీలి నారాయణలు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. నూతన అధ్యక్షుడిగా కడదాసు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా కంచె బాలప్ప, ఉపాధ్యక్షులుగా మ్యాకలపాండు, ఆర్లగడ్డ రవికుమార్, సహాయ కార్యదర్శులుగా సురేష్ కుమార్, వర్కాల నగేష్, కోశాధికారిగా నామని శ్రీనివాసులు ఎన్నికయ్యారు, మహిళా అధ్యక్ష, కార్మదర్శులుగా గంజి రత్నమ్మ, వర్కాలలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా తిరుపతమ్మ, గంజి పావని, సహాయ కార్యదర్శులుగా కవిత, వర్కాల త్రివేణి, పద్మ, కోశాధికారిగా మేఘమాల, కృష్ణవేణిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కపిలవాయికి అవార్డు రావడం పట్ల హర్షం

వనపర్తి సాంస్కృతికం: తెలంగాణ వైతాళికుడు దేవులపల్లి రామానుజరావు అవార్డుకు ప్రముఖ కవి, పండితుడు డాక్టర్ కపిలవాయి లింగమూర్తికి ఎంపిక చేయడం పట్ల జిల్లా సాహితీ కళా వేదిక అధ్యక్ష, కార్యదర్శులు పలుస శంకర్‌గౌడ్, ఓంకార్, బైరోజ్, చంద్రశేఖర్‌లు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 24న హైదరాబాద్‌లో లింగమూర్తికి పురస్కారం ప్రదానం చేయనున్నారని వారు తెలిపారు.

ఘనంగా బోనాలు

ఖిల్లాఘనపురం: మండలంలోని పర్వతాపురం, మామిడిమాడ, అప్పారెడ్డిపల్లి, సల్కెలాపురం తదితర గ్రామాలలో బోనాల పండుగను ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. బోనాలకు పూలను అలంకరించి వాటిపై దీపాలను పెట్టి అమ్మవారి చుట్టూ ప్రదక్షణలు చేశారు. అమ్మవారు తట్టు, అంటువ్యాధులు ప్రభలకుండా కుటుంబాలను చల్లగా చూడాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగుల ధర్నా



బ్యాంకు ముందు ధర్నా నిర్వహిస్తున్న బ్యాంకు సిబ్బంది

వనపర్తిటౌన్: ప్రైవేటు బ్యాంకుల విలీనాలను నిలిపి వేసి, ప్రైవేటీకరణ చేయవద్దని కోరుతూ ఆల్ ఇండియా బ్యాంకు స్ట్రైక్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్ బ్యాంకుల సిబ్బంది బంద్ చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగులు సుబ్బారావు, ప్రీతిలు మాట్లాడుతూ ఎన్‌పీఎస్ కార్పొరేట్‌లను మాఫీ చేసి ఆచారాన్ని సామాన్య ప్రజలపై మోపాలని ప్రభుత్వం యోచిస్తుందని ఆరోపించారు. మాఫీ చేసి వాటిని వెంటనే భర్తీ చేయాలని, చెల్లించే యోగ్యత ఉన్న లోన్‌లు ఎగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలీన పక్రియను వెంటనే నిలిచివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు నరేందర్‌రెడ్డి రాందాస్, ఎస్‌బీహెచ్ ఉద్యోగులు శ్రీధర్, రమేష్, అలీ, ఆదిత్యరెడ్డి, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్లు అధ్వానం

- గుంతల మయమైన రోడ్లు
- 8 తండాలకు బీటీ లేని వైనం
- పట్టించుకోని అధికారులు



కంకరతేలి ఇబ్బందికరంగా మారిన షాపూర్ ఊరాచు తాండ

ఖిల్లాఘనపురం: మండలంలో 17 గ్రామపంచాయతీలు, 23 తండాలు, 4 అనుసంధాన గ్రామాలున్నాయి. కాగా మండలంలోని మామిడిమాడ గ్రామానికి చెందిన బక్కతండా, అల్లమాయపల్లికి చెందిన, దేవబండతండా, వసురాంతాండ, సూర్యతండా, తిరుమలాయపల్లితండా, షాపూర్‌ఊరాచుతండా, ఆముదంబండతండా, సోళీపూర్‌కు చెందిన కోతులకుంటతండాలకు వెళ్ళే రహదారులు అధ్వానంగా మారాయి. కంకర తేలి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉండటంతో ఆయా తండాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారులు సక్రమంగా లేనందున వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలో రెనివల్ కోడ్ పేరుతో తిరుమలాయపల్లి, కమాలోద్దిన్‌పూర్, అంతాయపల్లి ఆగారం, వెంకటాంపల్లి, గట్టుకాడిపల్లి, రుక్కన్నపల్లి తదితర గ్రామాలలో బీటీలు పునఃనిర్మించారు. ఇంకా ఖిల్లాఘనపురం నుంచి పర్వతాపురం, మామిడిమాడ మీదుగా వెల్కిచర్ల వరకు సల్కెలాపురం నుంచి అప్పారెడ్డిపల్లి వెళ్ళే రోడ్డు మరింత దారుణంగా మారింది. ఇది కూడా రెనివల్ బీటీ వేయాల్సిన అవసరముంది.ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు నెలల్లో ఏ రోడ్డు కూడా గుంతలమయంగా ఉండకూడదని అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. కానీ ఆదేశాలిచ్చి 6నెలలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది పరిస్థితి ఇప్పటికైన గిరిజనులకు ఇబ్బంది కలగకుండా అన్ని గ్రామాలతో పాటు అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయించాలని ఆయా గ్రామాల ప్రజలు అలాగే తండావాసులు కోరుతున్నారు.

కంకర తేలిన రోడ్డుతో ఇబ్బందిగా ఉంది



షాపూర్‌ఊరాచుతాండ రహదారి అధ్వానంగా మారింది. వాహనాల రాకపోకలకు తీవ్రఇబ్బందిగా ఉంది. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అధికారులు స్పందించి అన్ని తండాలకు బీటీ రోడ్లు నిర్మించాలి.

● సోమ్లానాయక్, షాపూర్ ఉప సర్పంచ్

రెనివల్ కోడ్ పనులు చేపట్టాలి



సల్కెలాపురం నుంచి అప్పారెడ్డిపల్లి వెళ్ళే రహదారికి రెనివల్ కోడ్ పనులు చేపట్టాలి. రహదారి పూర్తిగా ఇబ్బందికరంగా గుంతలమయమైంది. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు త్వరగతిన చేపట్టాలి.

● బైకని చంద్రశేఖర్, సల్కెలాపూర్

గ్రామీణ వైద్యులు ఇక నుంచి వైద్య సేవకులే

● సీఐ సోమ్‌నారాయణసింగ్



మాట్లాడుతున్న సీఐ సోమ్‌నారాయణసింగ్

పెబ్బేరు: గ్రామీణ వైద్యులు డాక్టర్లు కాదు, ఇక నుంచి గ్రామ వైద్య సేవకులు మాత్రమే అని కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సోమ్‌నారాయణ సింగ్ అన్నారు. మంగళవారం పెబ్బేరు పోలీసు స్టేషన్‌లో మండలంలోని గ్రామీణ వైద్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామీణ వైద్యుల పరిమితులను వివరించారు. గ్రామీణ వైద్యులు డాక్టర్ అనే పేరు పెట్టుకోవద్దని, కేవలం గ్రామీణ వైద్య సేవకులు అని మాత్రమే పెట్టుకోవాలని సూచించారు. చట్ట పరిధిలో మాత్రమే పని చేయాలి. భ్రూణ హత్యలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామీణ వైద్యుల పరిధి మేరకే పని చేయాలని సూచించారు. ఈ మధ్యకాలంలో చోటు చేసుకున్న పరిణామాల సందర్భంగా ఆర్‌ఎంపీ, పీఎంపీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ పరిధి మేరకే పని చేయాలని లేకుంటే హద్దు మీరితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై ఓడి రమేష్, గ్రామీణ వైద్య సేవకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడాకారుల ఎంపిక

వనపర్తి క్రీడావిభాగం: స్థానిక బాలక్రిష్ణయ్య క్రీడాప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన అండర్ 14, 17 బాల బాలికల క్రీడా పోటీలు ముగిశాయని డీవైఎస్‌ఓ జిల్లా అధికారి కళ్యాణ్‌గౌడ్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో 10 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల బాలబాలికలు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీడీలు సురేందర్‌రెడి, కుమార్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ సుధీర్ కుమార్‌రెడ్డి, పీఈటీలు, ఏవో శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సమావేశం

స్థానిక డాక్టర్ బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో మంగళవారం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించినట్లు పీడీ కుమార్ తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.లక్ష్మయ్య, నరసింహ్మలను రాష్ట్ర కమిటీ ఎంపిక చేసిందని చెప్పారు. ఈ సందర్భంగా వారిని పూలమాలలతో ఘనంగా సన్మానించి పలు తీర్మాణాలు చేశారు. ప్రతి మండలంలో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీడీలు సురేందర్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ సుధీర్‌రెడ్డి, పీఈటీలు శ్రీకాంత్, శంశీర్, తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సినిమా గైడ్



బృందావన్	గౌతమ్‌నందా
శ్రీరామ	జయజానకీ నాయక
శ్రీనివాస	ఫిదా
శ్రీవెంకటేశ్వర	నేనేరాజునేనుమంత్రి
శ్రీరంగ	లై

వనపర్తిలో కూరగాయల ధరలు

టమాట	40	పచ్చిమిర్చి	40
కారకకాయ	40	ఉల్లిగడ్డ	30
ఆలుగడ్డ	20	బెండకాయ	40
క్యారెట్	80	క్యాబేజీ	30
బీన్స్	80	బీరకాయ	40
బీట్‌రూట్	40	క్యాప్సికం	60
చెవులకాయ	30	దొండకాయ	30
వంకాయ	40	క్యాలిఫ్లవర్	40

వనపర్తి గ్యాస్ సమాచారం

వెంకటేశ్వర	94401 56789
సాయి గాయత్రి	08545-232235
శ్రీబాలాజీ భారత్	08545-230024

వనపర్తి మండలం

తహసీల్దార్	- 9000101531
ఎంపీడీవో	- 8008901099
వ్యవసాయాధికారి	- 7288894325
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	- 9100121978
పీఆర్‌ఏఈ	- 9052818476
ఐబీ ఏఈ	- 9701375942
పశువైద్యాధికారి	- 7702771430
ఎస్సై	- 9440904757
ఏపీవో	- 7095505100
ఏపీఎం	- 8790990879
ఎంఈవో	- 9550414427

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

తెగుళ్ల నివారణకు
జాగ్రత్తలు తీసుకోండి

● రఘురాం, మండల వ్యవసాయ అధికారి



ఖిల్లాఘనపురం: గులాబీ రంగు తెగుళ్ళ నివారణకు రైతులుజాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి రఘురాం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

మండలవ్యాప్తంగా రైతులు ఏఏ పంటలు సాగు చేశారు..?

మండల వ్యాప్తంగా రైతులు 4వేల 125 ఎకరాలలో పత్తిపంట, 2025 ఎకరాలలో మొక్కజొన్న, 925 ఎకరాలలో ఆముదం పంట, 1056 ఎకరాలలో మొక్కజొన్న, 925 ఎకరాలలో ఆముదం పంట, 1056 ఎకరాలలో జొన్న పంటలను సాగుచేశారు.

పంటల పరిస్థితి ఎలా ఉం ది..?

వర్షాలు కురవగా పత్తి, మొక్కజొన్న, జొన్న, ఆముదం పంటలు వాడుముఖం పట్టాయి. దీనికి ఒక్క స్ప్రే పంపుకు 50 నుంచి 100 గ్రాముల యూరియా కలిపి పంటలపై పిచికారి చేసుకుంటే పదిరోజుల వరకు నీటి ఎద్దడిని తట్టుకుంటాయి.

ప్రస్తుతం పత్తి పంటకు ఆకు మడత వస్తుంది. దీనికి నివారణ చర్యలేంటి..?

పత్తి పంటలకు ఆకుమడత, తెల్లదోమ సోకడం జరుగుతుంది. దీనితో పాటు పేనుబంక గులాబీరంగు పురుగు ఎక్కువైంది. దీనికి ఒక ఎకరాకు 400మీలీ మోనోక్రోటోపాస్ 150 మీలీ ఇమిడాక్లోప్రైడ్ నీటిలో కలిపి పిచి కారి చేసుకుంటే తెగుళ్ళనునివారించుకోవచ్చు.

సూక్తి

మనకోసం చేసే పని మనతోనే అంతరించిపోతుంది. పరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది.


జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'దుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల బారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అంది స్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకు వచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి

F I E L K C U S Y E N O H
N P B C A G Z Q T T P F Y
G B N L R Z I Q D A I S Y
P O I F G O Y T E L O I V
R L G D I H C R O L J B Q
H E A E L Q B U G X I B X
H Y W V R O V Q S Q Y L I
Q S F O E A G M P F S Y Y
U L U S L N N I R Q N X A
M R Q W X F D I R O A C S
L T U L I P N E U A P E T
C K V C E X S U R M M X E
D A F F O D I L S D M S R

ASTER	HONEYSUCKLE	ORCHID
CROCUS	LAVENDER	PANSY
DAFFODIL	LILAC	SUNFLOWER
DAISY	LILY	TULIP
GERANIUM	MARIGOLD	VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?




మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?



మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. వృభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....

నవ్వుల్ నవ్వుల్




టీచర్ : కోడి మాంసా హారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్ !
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : మందారం
జంతర్‌మంతర్ : 1. భవిష్యత్తు 2. రామాయణం 3. అభివృద్ధి 4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. MILK 2. DUTY 3. SALT 4 ROCK

బొమ్మ గీయండి



రంగులు నింపండి



మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాశ్చాత్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

		15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
1) ఎ	8) ఎ	16) డి	24) బి	32) సి	40) సి
2) బి	9) డి	17) బి	25) ఎ	33) బి	41) సి
3) ఎ	10) సి	18) బి	26) బి	34) ఎ	42) బి
4) సి	11) ఎ	19) ఎ	27) సి	35) సి	43) ఎ
5) ఎ	12) సి	20) సి	28) సి	36) బి	44) బి
6) బి	13) డి	21) బి	29) ఎ	37) డి	45) సి
7) సి	14) సి	22) డి	30) బి	38) ఎ	46) బి

ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్X హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్X ఇఎల్)- టెక్నీషియన్X అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్X ఇఎల్, ఇడిఎన్X , బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్X్స/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్X్స/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్X ఇన్X స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్X కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్X 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్X్స) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్X్స) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్X టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్X్స రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్X (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్X డిగ్రీ ఇన్X సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్X ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్X పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అసోం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ


కొమ్ము సుందర్‌రాజు
పొలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి
2) బి	9) డి	16) ఎ
3) సి	10) డి	17) సి
4) సి	11) ఎ	18) ఎ
5) సి	12) సి	19) ఎ
6) బి	13) డి	20) సి
7) ఎ	14) బి	21) బి

22) డి	31) బి	40) డి
23) సి	32) బి	41) ఎ
24) సి	33) డి	42) ఎ
25) ఎ	34) ఎ	43) బి
26) బి	35) బి	44) సి
27) డి	36) సి	45) సి
28) బి	37) ఎ	46) సి
29) ఎ	38) సి	47) ఎ
30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్ / కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్ మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్ / కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట 6.00,9.00

SVC **సంగీత** 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

SVC **ఈశ్వర్** 70 ఎంఎం ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40
PVR RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10
PVR Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR Forum Mall 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20


Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis CCPL Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN 10.5 0,4.30,7.30
ASIAN Radhika కాప్రా - 10.50,4.25,10.20
ASIAN 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10
Miraj ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
సినీటౌన్ ఎ/సి మియాపూర్ 11.15,6.15 PM
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM
షా ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం11.15,2.15,6.15,9.15

గెలాక్సి ఎ/సి - టోలిచౌకి11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

PAID PREVIEW SHOWS AT TOMORROW



తారకరామా 70 ఎంఎం కాచిగూడ 8.45PM
శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 9.00PM

రామకృష్ణ ఎ/సి - అబిడ్స్ 9.00PM
భ్రమరాంబ - కూకట్‌పల్లి 9.00PM
అలంకార్ - లంగర్‌హౌజ్ 9.00PM
BRహైటెక్ - మాదాపూర్ 9.00PM

వైజయంతి - నాచారం 9.00PM
విమల్ ఎ/సి - బాలానగర్ 9.00PM
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 9.00PM
SVC **మహాలక్ష్మి** - కొత్తపేట 9.00PM

ASIAN 9.40, 10.00PM
మూసాపేట్ 9.00,9.20PM
ASIAN కూకట్‌పల్లి 9.55PM
ASIAN 9.50,10.05PM
ASIAN Radhika - కాప్రా 9.50PM
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 8.45PM
ASIAN - చింతల్ 8.45PM
PRASADS 10.00,10.15,10.30,10.45PM
BIG SCREEN: 10.45PM
PVR 10.10,10.20,10.50PM

PVR 11.05,11.10PM
PVR 10.20,10.40PM
PVR 10.00,10.30,10.40,10.50,11.00
INOX 9.40,10.00PM
INOX 9.40,10.00PM
Cinemas 10.20,10.30PM
Cinemas శామీర్‌పేట్ 10.30PM
Cinépolis 9.40,10.15,11.00PM
Cinépolis 9.45,10.30,10.00PM
Cinépolis 9.30,10.10,10.45

Tivoli 10.00,10.15,10.20,10.30PM
Cine Planet 9.50,10.00PM
Miraj 10.30,11.00PM
Platinum 8.45,9.00PM
Multiplex 10.15,10.30PM
ASIAN - 9.50PM
GEETHA ASIAN నిజామాబాద్ 9.50PM
SVC కరీంనగర్ 9.00PM
10.00,10.10PM

SUCCESSFULL YOUTHFUL HIT...



అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - కూకట్‌పల్లి
ఎ/సి - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమనగల్

విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్
ASIAN **శ్రీదేవి** ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN **గీతా** ఎ/సి - నిజామాబాద్

త్వరలో: **వెంకటేశ్వర** ఎ/సి - మర్రిపెడ, **వెంకటేశ్వర** - తిరుమలగిరి

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

11.00,2.00,6.00,9.00

PRASADS 9.15,10.00,10.40,1.00,4.00,7.00,10.30	Cinépolis 10.20,4.30,10.40, తమిళ్: 1.25,7.35	ASIAN - అత్తాపూర్ 10.30,1.25,4.35,7.00,10.30
తమిళ్: 10.45,1.15,7.15, బిగ్ స్క్రీన్: 9.15PM	Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,5.25	ASIAN రాధికా - కాప్రా 10.50,4.30,10.30
PVR మాదాపూర్ 10.20,11.35,1.30,4.40,7.50,11.00	Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,8.00	ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
PVR బంజారాహిల్స్ 10.15,1.00,7.25,11.00	TIVOLI సికింద్రాబాద్ 10.40,1.30,4.25,7.25	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15
PVR పంజాగుట్ట 10.00,1.10,4.20,7.30,10.30	Cine Planet - కొంపల్లి 10.30,1.20,7.40,10.20	ASIAN ఎ/సి - చింతల్ 11.30,6.30,9.30
PVR 10.00,11.05,1.10,1.40,4.20,5.10,7.30,10.40, తమిళ్: 4.00PM	దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,10.20	ASIAN - హన్మకొండ 10.40,1.40,4.10,7.05
INOX బంజారాహిల్స్ 10.00,11.15,12.45,4.10,6.50,10.10	ఎ/సి -ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.35,4.35,10.30
INOX 10.20,12.40,3.40,4.45,6.40,10.20	ASIAN - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cinemas AMEERPET అమీర్‌పేట్ 10.40,1.40,4.20,7.50,10.40	లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్	- వరంగల్ 11.30,3.00,6.30,9.30
Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40,10.40	ASIAN - కూకట్‌పల్లి 10.40,4.35,7.35,10.20	

MULTIPLEX BVK **విజయలక్ష్మి** - ఎల్.బి.నగర్ 10.45AM, 7.30PM

మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.15,2.15

సప్న ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00

గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

శారదా - కాప్రా 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

ఒక్క రోజు మాత్రమే:

సత్యం - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	**మనోజ్** ఎ/సి - దేవరకొండ	**కేజేఆర్** ఎ/సి - భువనగిరి	**సాయికృష్ణ** ఎ/సి - పరిగి
కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం	**సాయికృష్ణ** ఎ/సి - కోదాడ	**రాఘవేంద్ర** ఎ/సి - జడ్చర్ల	**వెంకటేశ్వర** - తిరుమలగిరి
వెంకటేశ్వర - నల్గొండ	**శాంతి** ఎ/సి - కామారెడ్డి	**శాంతి** ఎ/సి - మర్రిపెడ	**రఘు** పిక్చర్ల ప్యాలెస్ - చర్ల

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



వెంకటరమణ మెగాప్లెక్స్ ఎ/సి కాచిగూడ

INDIRA **రామకృష్ణ** 70ఎంఎం ఎ/సి - అబిడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

షమా ఎ/సి - జహనుమా	**యాదగిరి** - సంతోష్‌నగర్
ప్రియా 70 ఎ/సి - మల్లేపల్లి	**సెన్సేషన్** ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీసాయిరాజా - ముషీరాబాద్	మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీక్రిష్ణ - మహబూబ్‌నగర్ | **తిరుమల** - కరీంనగర్ | **ఆదిత్య** 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.00,2.30,5.00,10.45	సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM	ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
		ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15	**శ్రీరామా** ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరజ్ సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ - కొత్తపేట్ 11.00,2.00,6.15,9.15

శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS 1.00,3.30,8.15,10.45
PVR INORBIT MALL 11.35,2.20,7.35,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR CENTRAL MALL - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR FORUM MALL 11.10,1.50,5.00,7.35,10.50
INOX GVK 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
BIG Cinemas AMEERPET ఎ/సి - 11.00,1.50,7.40
BIG Cinemas SHAMEERPET - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis CCPL - MALKAJGIRI - 11.00,2.20,7.55,10.45
Cinépolis ATTAPUR ఎ/సి - 11.10,2.00,7.35
Cine Planet - కొంపల్లి 10.50,4.00,7.40
Miraj ఎ/సి - 11.40,2.20,7.40
T ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,9.15
ASIAN CINE SQUARE ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN - అత్తాపూర్ 4.40,10.40
ASIAN RADHIKA రాధిక - కాప్రా 1.50,7.40
MULTIPLEX BVK L.B.NAGAR ఎ/సి - 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30,9.30
గంగ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15
షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30AM
స్వప్న - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:
SVR శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా
సెలక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
రేపటి నుండి:
సీతారామా - మణుగూరు

సాయికృష్ణ - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
శుక్రవారం నుండి:
వెంకటేశ్వర - నల్గొండ

శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
రంగా 70 ఎ/సి - వనపర్తి
భవాని ఎ/సి - పరిగి

దుర్గా కళామందిర్ - జగిత్యాల
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
కేజేఆర్ - భువనగిరి
బాలాజీ - సిద్దిపేట

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.15,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
BIG Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis CCPL - MALKAJGIRI - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI SECUNDERABAD 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
Miraj మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN CINE SQUARE - ఉప్పల్ 1.45,7.45
T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

సాగునీరు విడుదల చేయాలి

- ప్రాజెక్టు అధికారులతో వాగ్వివాదం
- టీడీపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ఆత్మకూర్: జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ డిస్ట్రిబ్యూటరీ అనుసంధాన కాలువలకు అధికారులు సాగునీరు నిలిపివేయడాన్ని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలో టీడీపీ ఆధ్వ ర్యంలో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆత్మకూర్, అమరచింత మండల టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రైతులతో కలిసి ఆత్మకూ ర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీచౌ క్‌లో రాస్తారోకో, మానవహారం చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి టీడీపీ నాయకులు మాట్లాడారు. జూరాల ప్రాజెక్టు చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఖరీఫ్



తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

సాగు మొదటిలోనే వారబంధి ప్రకటించడం సిగు చేటని విమర్శించారు. ప్రాజెక్టు అధికారులు, అధి కార పార్టీ నాయకులు ముందుచూపు లేకుండా ఇష్టానుసారంగా ప్రాజెక్టు నీటిని దిగువకు తరలిం చారని వారు విమర్శించారు. ప్రధాన ఎడమ కాలు వ ద్వారా నీరు కిందకు వదులుకుంటూ కేవలం ఇక్కడి రైతులకు ఇబ్బంది పెట్టడానికి డిస్ట్రిబ్యూటరీ కాలువలు ఎందుకు బంద్ చేశారని వారు ప్రశ్నిం చారు. మెయిన్ కెనాల్‌కు వారబంధి పెట్టకుండా పిల్ల కాలువలకు వారబంధి విధించడం ఎంతవ రకు న్యాయమని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కోటి ఎకరాలకు నీరు ఇవ్వలేని పరిస్థి తిలో ఉందని వారు విమర్శించారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో జూరాల ప్రాజెక్టు డీ-2 కార్యా లయం చేరుకొని అక్కడి అధికారులతో టీడీపీ నాయకులు వాగ్వివాదం చేశారు. రైతులకు అన్యాయం జరిగితే టీడీపీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు రామలక్ష్మారెడ్డి, బాలకిష్టరెడ్డి, ఎస్‌టీడీ శ్రీనివా సులు, ఎంపీటీసీలు హర్షవర్ధన్ రెడ్డి, అశ్వినికుమార్, కరుమన్న, శ్రీను, మనోహర్‌రాజ్‌శెట్టి, రామకృష్ణయా దవ్, గడ్డమేదిశ్రీను, తిరుపతయ్యగౌడ్, చెన్నయ్య, అబ్రహం, తిరుపతయ్య, సురేష్, చిన్ననరసింహ్మా, నర్సింహ్మాలుగౌడ్, చంద్రయ్య పాల్గొన్నారు.

అంధత్వ నివారణపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ శ్వేతామహంతి



సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ శ్వేతామహంతి, సదస్సుకు హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

వనపర్తి కలెక్టరేట్: అంధత్వం రాకుండా తీసు కోవలసిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పిం చాల్సిన అవశ్యకత ఉందని కలెక్టర్ శ్వేతామహంతి అన్నారు. అంధత్వాన్ని నివారించేందుకు స్వచ్ఛంద సంస్థలు పట్టణంలోని తరుణి బాంక్విట్ హాలులో వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సాక్ష్యం స్వచ్ఛంద సంస్థలు కలిసి కార్నియా అంధత్వ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆమె అన్నారు. ఇందులో భాగంగా దేశంలో ఆరుజి ల్లాలను ఫైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా దీంట్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ ఒకటని అన్నారు. ఇక వనపర్తి జిల్లాలోని ఘణపురం, పెబ్బేరు, పెద్దమం దడి, అమరచింత మండలాలను ఎంపికచేసినం దున ఈ మండలాలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు అవగాహణ కల్పించడానికి ఈ కార్య క్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అయితే ప్రతి ఒక్కరూ సరైన జాగ్రత్తలు పాటించక పోవడం వల్ల ఎక్కువగా అంధత్వం వచ్చే అవ కాశం ఉందన్నారు. పిల్లల్లో ఎక్కువగా వచ్చే కాట రాక్ట్, కార్నియల్, గ్లైకోమా, విటమిన్-ఏ లోపాల వల్ల వచ్చే అంధత్వాన్ని ముందు జాగ్రత్తలు తీసుకుంటే నివారించ వచ్చని కెలక్టర్ అన్నారు. మన జిల్లాలో ఎంపిక చేసిన మండలాలలో గత ఆరు నెలలుగా 29 గ్రామాలలో 21 వేల 273 మందిని సర్వే చేస్తే 1442 మందిని కంటి పరీక్షలకు పంపగా 165 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించినట్లు ఆమె తెలిపారు.

అయితే సాక్ష్యం స్వచ్ఛంద సంస్థ సహాకారంతో ఇంటింటీ సర్వే కొనసాగిస్తామని దీనికి వైద్యసిబ్బం దికి, స్వచ్ఛంద సంస్థ సభ్యులకు స్థానిక ప్రజాప్రతి నిధులు సహకరించాలని ఆమె కోరారు. అలాగే కంటి అద్దాల వాడకం, నేత్రధానంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. సాక్ష్యం సంస్థ ప్రతినిధి డాక్టర్ సంతోష్ మా ట్లాడారు. అంధత్వం కలగకుండా జాగ్రత్తలు తీసుకో వడంతో పాటు ప్రతి ఒక్కరు నేత్రదానం కోసం ముందుకు రావాలని పిలుపు నిచ్చా రు. కార్యక్ర మంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, డీపీవో వీరబుచ్చయ్య, డీఈవో సశీందర్ రావు, 5 మండలాల ఎంపీపీలు, జెట్పీటీసీలు పాల్గొన్నారు.

గోరక్షణ పేరుతో దాడులకు పాల్పడితే చర్యలు

- వాహనాల్లో గోవులను తరలిస్తే కఠిన శిక్షలు తప్పవు
- ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



మాట్లాడుతున్న ఎస్పీ

వనపర్తి క్రైం: గోసంరక్షణ పేరుతో వాహనా లలో గోవులను తరలించే వారిపై అనవసరంగా దాడులకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎస్పీ రోహిణి ప్రియద ర్శిని హెచ్చరించారు. ఎవరైనా వాహనాలలో గోవులను తరలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వరుస పండుగలు బక్రీద్, గణేష్ ఉత్సవాలు దృష్టిలో ఉంచుకొని ప్రజలు శాంతి యుత వాతావరణాన్ని నెలకొల్పాన్నారు. ఆకతాయిలు చట్టాన్ని చేతిలోకి తీసుకొని అల్లర్లు సృష్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే పరి స్థితి లేదన్నారు. గణేష్ ఉత్సవ నిర్వహాకులు పోలీసులు సూచించిన నిబంధ నలు పాటించాలని లేకపోతే నిర్వహాకులపై తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. వరుస పండుగలు ఉండటంతో కొంత మంది అల్లర్లు సృష్టిం చడానికి ప్రయత్నిస్తే అట్టివారి సమాచారాన్ని ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారిని గొప్యంగా ఉంచాతామని తెలిపారు.

'గ్రామ సమస్యలు పరిష్కరించాలి'

అమరచింత: గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం అంద జేశారు. గ్రామానికి మంజూరైన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు చేపట్టా లనిప్రాథమిక పాఠశాల తాగునీటివసతి లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి పైపులైన్లు లేకేజీ కావడంతో మురికి నీరు పైపులలో చేరి సరఫరా అవుతుందని అన్నారు. దీంతో గ్రామస్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. పైపులైన్ మరమ్మతు చేపట్టాలని సర్పంచు, కార్యదర్శులకు తెలిపినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, గ్రామాన్ని సంరక్షించి గ్రామస మస్యలు పరిష్కరించాలని వారు వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మల్లేష్, క్రిష్టయ్య,కుతుబ్, వెంటకేష్‌లు ఉన్నారు.

మైనర్లకూ మద్యం... మాకు కావాలి భత్యం



మద్యం కొనుగోలు చేస్తున్న బాలురు

జిల్లా కేంద్రంలో మద్యం వ్యాపారు లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలు తుం గలో తొక్కి మైనర్ బాలలకు సైతం మద్యం బాటిళ్లను విక్రయిస్తూ తమకు భత్యం దొరికితే చాలు అన్నట్లుగా అమ్మకాలు సాగిస్తు న్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ మద్యం దుకాణంలో మైనర్ బాలలు మద్యం కొనుగోలు చేస్తున్న దృశ్యం ఆంధ్రజ్యోతి కంట పడింది. నిత్యం ఇదే తంతు కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించు కోవడం లేదని విమర్శలు ఉన్నాయి.

- ఎండీ. యూసుఫ్ , ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్

మట్టి గణపతితో పర్యావరణాన్ని కాపాడుకుందాం

- మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చారెడ్డి

పెబ్బేరు: మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గౌనిబుచ్చారెడ్డి అన్నారు. మంగళవారం మా ర్కెట్ యార్డులో ఆయన మాట్లాడారు. పీఓపీతో త యారు చేసిన వాటి వల్ల వాతావరణం కాలుష్యం అవుతుందని పేర్కొన్నారు. వనపర్తిలోనే మొట్ట మొదటి సారిగా మార్కెట్ యార్డు ఆవరణలో మట్టి వినాయకులతో పాటు,నవ ధాన్యాలతో విగ్రహాలను ఏర్పాటు చేసి ఇళ్లలో ఏర్పాటు చేసుకొనే వారికి పంపిణీ చేస్తామని తెలిపారు. ఈనెల 24న తెలం గాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజ న్‌రెడ్డి సమక్షంలో తయారు చేస్తామని తెలిపారు. చెప్పారు. నిమజ్జనం కార్యక్రమం కూడా సంప్ర దాయ బద్దంగా నిర్వహిస్తామని భజనలు, కోళాటా లతో భక్తి మార్గంలో నిమజ్జనం చేయడం జరుగు తుందని అనంతరం నవధాన్యాలను రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఆయ నతో పాటు కిరాణం మర్చంట్, రైస్‌మిల్లు అసోసియే షన్ సభ్యులు ఉన్నారు.

భూమాయ కథనంపై ఆర్డీవో విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రారెడ్డి

ఆత్మకూర్: ఆంధ్ర జ్యోతిలో మంగళవారం ప్రచురితమైన భూమాయ కథ నానికి ఆర్డీవో స్పందించి మం గళవారం ఆత్మ కూర్ తహసీ ల్దార్ కార్యాలయంలో విచా రణ చేపట్టారు. ఈ సంద ర్భంగా రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మండల పరిధిలోని రేచింతల గ్రామానికి చెందిన భూమి సాగు చేస్తున్న వారిని గ్రామస్తులను వేరువేరుగా విచారించారు. ఫిర్యాదు దారులు హైదరాబాద్‌లో ఉండడంతో విచారణకు రాలేకపో యారు. పూర్తి ఆధారాలు ఉన్నాయని నేరుగా ఆర్డీవోకు కలిసి నివేదిస్తామని ఫిర్యాదుదారులు పేర్కొన్నట్లు తహసీల్దార్ తెలి పారు. కాస్తులో ఉన్న గొల్ల పకీరన్న, బాల్ రాం, రాములు,క ర్రెన్న మాత్రం భూమి తమదే అని 2007 ప్రకారం తమదే అని విచారణలో చెప్పినట్లు తెలిసింది. అందరి వాదనాలు, రికార్డు లను పరిశీలించిన ఆర్డీవో నివేది కను కలెక్టర్‌కు అందజేయను న్నట్లు తెలిపారు.

చదరంగంలో చిచ్చుర పిడుగు

- ఐదేళ్ల వయస్సులోనే చెస్‌లో ఎత్తులు వేసిన హర్షవర్ధన్
- తండ్రి వద్దే తొలి అడుగులు
- ర్యాపిడ్ చెస్‌లో ఏకకాలంగా ఐదు మందితో ఆడే సత్తా
- జాతీయస్థాయికి ఎదుగుదల
- ప్రోత్సాహం లేక ఢిల్లీ టోర్నీకి దూరం
- స్పాన్సర్లు ముందుకొస్తే సత్తా చాటుతానంటున్న హర్ష


చెస్ ఆడుతున్న హర్షవర్ధన్

వనపర్తి: చదరంగంలో చిచ్చుర పిడుగులా చెలరేగిపోతున్నాడు హర్షవర్ధన్. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం మందాపురానికి చెందిన హర్ష ఐదేళ్ల వయస్సులోనే చదరంగం బోర్డుపై వేశాడు. నేడు జాతీయస్థాయి టోర్నీకి కూడా ఎంపికయ్యే స్థాయికి ఎదిగాడు. తండ్రి సత్యనారాయణ వద్దనే చెస్ పాఠాలు నేర్చుకున్నాడు. ఒక వైపు ఓనమాలు దిద్దుతూనే మరోవైపు చదరంగం బోర్డుపై మంత్రాంగంతో భటులను ముందుకు నడిపించడం, అశ్వాలు, ఒంటెలు, ఏనుగులతో ప్రత్యర్థిని ఉక్కిరి బిక్కిరి చేసి చెక్ పెట్టడంలో ప్రావీణ్యం పొందాడు. స్కూలు స్థాయి నుంచే చెస్‌లో రాణిస్తూ అనేక వేదికలపై విజేతగా నిలుస్తూ అవార్డులు, రివార్డులు పొందుతున్న హర్షవర్దన్ తనకు స్పాన్సర్స్ అండగా నితబడితే మరింతగా ఎదుగుతానని చెబుతున్నాడు.

స్పాన్సర్లు లేకపోవడంతో..

2015లో నల్గొండలో జరిగిన పోటీల్లో చక్కగా రాణించి జాతీయ పోటీలకు ఎంపికైన స్పాన్సర్స్ లేక ఎదిగి లేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థికస్తోమత లేక ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి టోర్నీలో ఆడలేకపోయానని చెబుతున్నారు. చెస్‌లో ప్రధాన పాత్ర పోషించే ఎలక్ట్రానిక్ టైమర్ కూడా కొనలేక పోయాడు. ప్రస్తుతం చెస్ క్రీడా పుస్తకాలను చదువుతూ, యూ ట్యూబ్, ఆన్‌లైన్‌లో తరచూ ప్రాక్టీస్‌చేస్తూ అంతర్జాతీయ ఫీడ్ ర్యాంకుకోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఎవరైనా స్పాన్సర్ చేస్తే గ్రాండ్‌మాస్టర్లతో శిక్షణపొంది జాతీయస్థాయి వేదికలపై తనసత్తా చూపిస్తానంటున్నాడు.

హర్ష సాధించిన విజయాలు

- టెన్త్ చదివేటప్పుడు జిల్లాస్థాయి టోర్నమెంట్‌లో ద్వితీయ బహుమతి
- మహబూబ్‌నగర్‌లో జరిగిన ఓపెన్ చెస్‌పోటీల్లో 8వ స్థానం
- 10వ తరగతిలో ఉన్నపుడు హైదరాబాద్‌లో నిర్వహించి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో రెండో స్థానంలో నిలిచి ప్రత్యేక బహుమతి అందుకున్నాడు.
- ఉమ్మడి జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి చెస్‌లో ప్రథమస్థానం.
- 2015లో నల్గొండలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-19 సెలక్షన్స్‌లో ఫస్ట్ ప్రైజ్.
- 2015 నల్గొండలో నిర్వహించిన జాతీయస్థాయి సెలక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి చెస్ టోర్నమెంట్‌కు ఎంపిక. ఆర్థిక స్తోమత లేక ఈ టోర్నమెంట్‌లో పాల్గొనలేదు.

తండ్రి వద్దనే చెస్ పాఠాలు

పాన్‌గల్ మండలం మందాపురానికి చెందిన సత్యనారాయణ, హైమావతిల కుమారుడు హర్షవర్దన్. తన ఐదవ ఏట నుంచే తండ్రి వద్దనే చెస్ పాఠాలు నేర్చుకున్నాడు. ఐదవ తరగతి చేరుకునే సరికి చదరంగంపై బాగా పట్టు సాధించాక ప్రతి గేమ్‌లో తండ్రినే ఓడించసాగాడు. నాటి నుంచి చేటి వరకు దశాబ్ద కాలంలో తండ్రి సత్యనారాయణ హర్షవర్దన్‌పై ఒక్క పర్యాయం కూడా గెలుపొంద లేకపోయారు. ఇంటర్ పూర్తిచేసి ప్రస్తుతం ఐటీఐ చేస్తున్నాడు. పాఠశాల స్థాయి నుంచి నిర్వహించిన ప్రతి చెస్ పోటీల్లో విజయం సాధిస్తూ వచ్చాడు. కళాశాల స్థాయిలో కూడా తన ఎత్తులతో ప్రత్యర్థులను చిత్తు చేస్తూ అండర్-19 ఓపెన్ చెస్ టోర్నీలో సైతం చక్కగా విజయాలు సొంతం చేసుకున్నాడు. ఆన్‌లైన్‌లో వివిధ దేశాలకు చెందిన పేరుమోసిన చెస్ క్రీడాకారులతో గేమ్ ఆడుతూ తాను వేసే ఎత్తులకు పదును పెంచుకున్నాడు. ర్యాపిడ్ చెస్ ఆడడం అంటే అమితాసక్తి ప్రదర్శించే ఇతడు ఏకకాలంలో ఐదు మందితో చెస్ ఆడగల సత్తా సొంతం చేసుకున్నాడు. ఎప్పటికైనా మనదేశంలోని గ్రాండ్‌మాస్టర్ల సరసన తాను నిలవాలన్నదే తన లక్ష్యమంటున్నాడు.


మెడల్స్, ప్రశంసా పత్రాలతో హర్షవర్ధన్

నిధులు.. విధులు నిల్

- నిర్వీర్యమైన జిల్లా పరిషత్
- మూడేళ్లుగా ఇదే పరిస్థితి
- నిలిచిన బీఆర్‌జీఎఫ్, 14వ ఫైనాన్స్ నిధులు
- అరకొరగా వస్తున్న స్టేట్, జనరల్ ఫండ్సే దిక్కు
- అడ్మినిస్ట్రేషన్ కే పరిమితమైన యంత్రాంగం
- గ్రామాల్లో తిరగలేకపోతున్న జడ్పీటీసీ సభ్యులు



మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి: నిధులు లేక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ పరిపాలన స్తంభించింది. గతంలో బీఆర్‌జీఎఫ్, ఆర్థిక సంఘం పథకాల కింద ఏటా కనిష్టంగా రూ.35 కోట్ల నిధులు వచ్చేవి. వీటికి అదనంగా స్టేట్ ఫైనాన్స్, జనరల్ ఫండ్స్ ద్వారా వస్తున్న నిధులతో ఆయా మండలాల్లో అభివృద్ధి పనులను చేపట్టేవారు. ప్రస్తుత పాలకవర్గం ఏర్పాటయ్యాక జిల్లా పరిషత్ కు బీఆర్‌జీఎఫ్ కింద కొత్తగా నిధులేమీ రాలేదు. గత పాలకవర్గ హయాంలో మంజూరయిన నిధులు వెనక్కిపోకుండా, కొత్తగా చేపట్టిన పనులకు సంబంధించిన నిధులు మాత్రమే దక్కాయి. పాలకవర్గం ఏర్పాటయిన కొత్తలో రమారమి రూ.6 కోట్ల మిగులునిధులతో పనులు అయ్యాయనిపించారు. 13వ ఆర్థికసంఘం కింద 2014-15లో రూ.12.86కోట్లు, 2015-16లో రూ.3.49కోట్ల పనులు మాత్రమే దక్కాయి. బీఆర్‌జీఎఫ్ రద్దవడం, 14వ ఆర్థిక సంఘం ఏర్పాటవడం, ఈ నిధులనుకేంద్రం నేరుగా గ్రామ పంచాయతీలకు ఇస్తుండడంతో జిల్లాపరిషత్ ల కీలువిరిచినట్లయ్యింది. ఈ రెండురకాల నిధులు తప్ప జడ్పీ ప్రస్తుత పాలకవర్గం అమల్లోకి వచ్చాక బలమైన నిధులు సాధించుకున్న దాఖలాలు లేకపోవడం దయనీయ స్థితిని తెలియజేస్తోంది.

అరకొరగా స్టేట్ ఫైనాన్స్ నిధులు

కీలకమైన బీఆర్‌జీఎఫ్, ఆర్థిక సంఘం నిధుల్లేకపోడంతో అరకొరగా వస్తున్న స్టేట్ ఫైనాన్స్ నిధులే జడ్పీకి దిక్కయ్యాయి. ఈ నిధులు 2015-16లో రూ.1.30 కోట్లు రాగా, 2016-17లో కేవలం రూ.5 లక్షలే వచ్చాయి. ఈ యేడాది కేవలం రూ.43 లక్షలు వచ్చాయి. ఈ నిధులతో చిన్నాచితక పనులే తప్ప శాశ్వతంగా ఉండిపోయే ఒక్క పని కూడా చేయలేకపోతున్నామని జడ్పీటీసీలు వాపోతున్నారు. గ్రామాల్లోకి వెళితే రూ.10వేల విలువజేసే పనులకు కూడా ధైర్యంగా నిధులిస్తామని చెప్పలే నిస్థితి నెలకొందని పలువురు జడ్పీటీసీలు వాపోతున్నారు.

జడ్పీటీసీలకు ప్రత్యేకంగా ఇచ్చిన నిధుల పనులూ అంతంతే

జిల్లా పరిషత్ సభ్యులు ప్రత్యేక జీఓ ద్వారా ఎంఆర్ఆర్(మెయింటనెన్స్ ఫర్ రూరల్ రోడ్స్) కింద సుమారు 7.20 లక్షలతో దాదాపు 36 పనులు చేపడితే, అవి చట్ట విరుద్ధంగా చేస్తున్నారని కోర్టుకు వెళగా అప్పట్లో పనులు ఆగిపోయాయి. ఇందులో కేవలం 5 పనులు మాత్రమే పూర్తయ్యాయి. కేసును కోర్టు కొట్టేసినా మిగిలిన పనులకు సంబంధించి ఇప్పటికీ స్పష్టత రాకపోవడం సభ్యుల పరిస్థితిని తెలియజేస్తోంది. రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే టీడీ నిధులు కూడా 18 నెలలుగా రాకపోవడం జిల్లా పరిషత్ ల నిర్వహణపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపుతోందని సభ్యులు వాపోతున్నారు. సాధారణ నిధుల కింద 2014-15లో రూ.20.95 లక్షలు, 2015-16లో రూ.59.86 లక్షలు, 2016-17లో రూ.29.93 లక్షలు, 2017-18లో రూ.29.93 లక్షల నిధులు మాత్రమే జిల్లా పరిషత్ కు దక్కాయి. ఇలా అరొకరగా వస్తున్న నిధులతోనే జడ్పీ ద్వారా పనులు చేయాల్సిన దయనీయస్థితి నెలకొంది. అరకొర నిధులు, జిల్లాల విభజన నేపథ్యంలో జిల్లా పరిషత్ సమావేశాలు కూడా నిర్వహించలేని పరిస్థితి ఉందని, మూడు మాసాలకోసారి ఈ సమావేశాలు నిర్వహించకపోతే జడ్పీ పాలకవర్గం రద్దవుతుందనే నిబంధన ఉండడంతో తప్పని పరిస్థితుల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారని విమర్శలున్నాయి.


పాఠశాల ఆవరణలో ఏపుగా పెరిగిన మొక్కలు

పచ్చని బడి

- గుంటుపల్లి ప్రాథమిక స్కూల్‌లో పర్చుకున్న పచ్చదనం
- గత హరితహారంలో నాటిన 200 మొక్కలు
- సంరక్షించిన చిన్నారులు
- ప్రతి విద్యార్థికి ఒక మొక్క దత్తత
- ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని ఇస్తున్న వైనం
- ఎందరికో స్ఫూర్తిదాయకం..
- పలువురి అభినందనలు

గద్వాల రూరల్: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి పాఠశాలను పచ్చనిబడిగా మార్చాయి. గత ఏడాది చిట్టి చేతులలో ప్రాణం పోసుకున్న మొక్కలు నేడు పచ్చదనాన్ని పంచుతున్నాయి.. పాఠశాల ఆవరణలోని కొద్ది స్థలంలోనే ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రెండు వందల మొక్కలను నాటారు. వాటిని నిత్యం నీళ్లపోస్తూ సంరక్షించడంతో నేడు ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. మండలంలోని అన్ని పాఠశాలలకు స్పూర్తిదాయకంగా నిలుస్తుంది గుంటిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల.

మొక్కలను సంరక్షించేందుకు పక్కా ప్రణాళిక

హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించేందుకు హెచ్‌ఎం బాలుతో పాటు ఉపాధ్యాయులు పక్కా ప్రణాళికను రూపొందించారు. పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ ఉండటంతో వాటికి రక్షణ ఏర్పడింది. ప్రతి మొక్కకు నంబర్లను కేటాయించి పాఠశాలలో ఉన్న 209 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మొక్కను దత్తత ఇచ్చారు. వేసవిలో సెలవులు వచ్చినా ఒక్కొక్క మొక్కకు సపోటుగా కర్రను పెట్టి వాటికి ప్లాస్టిక్ కవర్లను కట్టి అందులో నీళ్లను పోసి బిందువుగా పడేటట్లు చేశారు. ఇప్పుడు అవి ఏపుగా పెరిగాయి. పచ్చదనాన్ని ఇస్తు అందాన్ని అహ్లాదాన్ని తీసుకవచ్చాయి.

నీళ్లు పోసి రక్షించా



హరితహారంలో నాటిన మొక్కను అప్పగించగా నీళ్లపోసి సంరక్షించా. చేతి పంపుల నుంచి నీళ్లు తెచ్చి పోశాం. అంతే కాకుండా కలుపు కూడ తీశాం. ఇప్పుడు అవి పెద్దగా అ య్యాయి. చాలా సంతోషంగా ఉంది.

● నవీన్, 7వ తరగతి విద్యార్థి


పచ్చని చెట్లతో కళకళలాడుతున్న పాఠశాల

వనపర్తి సాంస్కృతికం: బోనమో' తల్లీ అంటూ మంగళవారం పోచమ్మ అమ్మవారి బోనాలు సాగాయి. పురాతన ఆచారం ప్రకారం శ్రావణమాసం అనంతరం వనపర్తిలో నిర్వహించే బోనాల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బోనాలు సమర్పించడానికి జిల్లా కేంద్రంలోని అన్ని కాలనీల నుంచి భారీ ఎత్తున మహిళలు తరలివచ్చారు. బోనం కుడలను అందంగా పూలతో, రంగులతో అలంకరించి పసుపు, కుంకుమ వేపాకులతో ముస్తాబు చేశారు. డప్పులు, నృత్యాలతో యువకులు ముందు నడుస్తుండగా బోనాలు ఎత్తిన మహిళలు ముందకు సాగారు. వందలాది మహిళలు పట్టుచీరలు ధరించి తలపై బోనాలతో చేతుల్లో వేపాకు కొమ్మలతో ఒక్కసారిగా రావడంతో పోచమ్మ ఆలయం పరిసరాలు రంగులమయంగా కనిపించాయి. గ్రామ దేవత పోచమ్మను దర్శించుకొని

- ఘనంగా పోచమ్మ బోనాలు
- భారీగా తరలి వచ్చిన మహిళలు
- డప్పులు నృత్యాలతో ఊరేగింపులు
- భక్తులతో కిటకిట లాడిన పోచమ్మ గుడి
- అమ్మవారికి నైవేద్యం సమర్పించిన భక్తులు


వనపర్తిలో బోనాలతో వెళ్తున్న మహిళలు

బోనమో తల్లీ

బోనాలు, నైవేద్యం భక్తులు సమర్పించారు. ప్రతి ఒక్కరూ అమ్మ వారికి కోళ్లు, మేకలు, గొర్రెలను బలి ఇచ్చారు. పలు కాలనీలనుంచి బోనాలతో బయలు దేరిన మహిళల ముందు శివ సత్తులు పూనకాలతో ఊగిపోయారు. పోచమ్మ తల్లిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.


బోనాలను తీసుకువస్తున్న మహిళలు


జంతువులను బలి ఇస్తున్న భక్తులు

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు చారకొండ విద్యార్థిని


గెలుపు అనంతరం కరాటే మాస్టర్లతో పూజశ్రీ గౌడ్

చారకొండ: రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు చారకొండ విద్యార్థిని ఎంపికైంది. హైదారబాద్ ఎల్‌బీనగర్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో సోమవారం జరిగిన జిల్లాస్థాయి అండర్17 స్పైరింగ్ కరాటే పోటీల్లో 52/55 కేజీల విభాగంలో నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రానికి చెందిన ఎద్దుల పూజశ్రీగౌడ్ బంగారు పతకం సాధించి. రాష్ట్ర స్థాయి ఎంపికయ్యింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరాటే అసోసేషియన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌గౌడ్ హాజరయ్యారు. ప్రస్తుతం విద్యార్థిని హైదారబాద్ పెద్ద అంబర్‌పేటలోని గాయత్రీ కళాశాలలో బైపీసీ మొదటి సంవత్సరం చదువుతుంది. జిల్లాస్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించి. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై తల్లిదండ్రులు ఎద్దుల కృష్ణవేణి, ప్రతాప్‌గౌడ్, కరాటే మాస్టర్ బ్లాక్‌బెల్ట్ 6డాన్ డి.రాము, చారకొండ మండల టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెల్ల గురువయ్యగౌడ్, గ్రామస్థులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మోడల్ స్కూల్ విద్యార్థినుల ప్రతిభ

వెల్దండ: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఇటీవల నిర్వహించిన రెండో జాతీయస్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచి పతకాలు కైవసం చేసుకున్నారు . 9వ తరగతికి చెందిన అనిత బ్లాక్‌బెల్ట్ విభాగంలో బంగారుపతకం , ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థిని అనూష బ్లాక్‌బెల్ట్‌లో వెండి పతకం, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని మౌనిక ఇదే విభాగంలో మూడో స్దానంలో నిలిచింది. వీరు పతకాలతోపాటు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పలత, మాస్టర్ కుమార్, పీఈటి రవీందర్‌లతో పాటుగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు అభినందించారు.


విద్యార్థినులను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు